సాక్షి 24|7
తూర్పుగోదావరి
మంగళవారం 2-1-2018

మనం కలిస్తే అంతా మంచే



నిజమే కదా... వీరిద్దరూ జిల్లాకు అధికారిక సారథులు. జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రాది పరిపాలనా విభాగమైతే ఎస్పీ విశాల్ గున్నీది శాంతిభద్రతల పర్యవేక్షణ విభాగం. వీరిద్దరూ సమన్వయంతో ముందుకు వెళ్తే జిల్లా సుభిక్షం. కొత్త వత్సరం సంతోషదాయకం.

- 7లో

ఏమి చేస్తిరి... మళ్లీ వస్తిరి



- 'జన్మభూమి–మా ఊరు' పై జనం ప్రశ్నలు
- అమలు కాని కార్యక్రమాలతో పండగెలా...?
- అర్జీలకు కలగని మోక్షం
- ప్రజలు నిలదీస్తారేమోనని టీడీపీ భయం
- ఉత్కంఠ మధ్య నేటి నుంచి జన్మభూమి సభలు

2లో



ఓఎన్‌జీసీ గ్యాస్ లీకై..

- హడలిపోయిన జనం
- ప్రతి సారీ ఇదే తంతంటూ స్థానికుల ఆగ్రహం

-3

అంబేడ్కర్, రంగా విగ్రహాలు ధ్వంసం



- ఇరువర్గాల మధ్య ఘర్షణ
- పోలీసుల జోక్యంతో అదుపులోకి పరిస్థితి

-3



సకల కళా రంగానికి అదృష్ట దీపక్

- రచనత్వం పరిమళించే.. మంచి మనసు ఆయనది..
- బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు

-6

నిషారెత్తించారు

- డిసెంబర్ 31న హోరెత్తిన మద్యం అమ్మకాలు
- ఒక్క రోజే రూ.10 కోట్ల విలువైన మద్యం తాగేశారు
- 2016 డిసెంబరులో రూ. 129 కోట్ల విక్రయాలు
- 2017 డిసెంబరులో రూ.170 కోట్ల విక్రయాలు
- గత ఏడాదితో పోల్చితే 32 శాతం పెరిగిన అమ్మకాలు



ఓ వైపు మద్యం దుకాణాల హంగామా ...రా ...రమ్మంటూ ఆకర్షణీయ ప్రకటనలతో ఆహ్వానం...మా మందు తాగితే బిర్యానీ ఫ్రీ అని ఒకరంటే, .. కాదు, కాదు మా లిక్కరు దుకాణంలో అడుగుపెడితే బీరు బాటిల్ ఫ్రీ అంటూ పిలుపులివ్వడంతో మందుబాబులు తెగ రెచ్చిపోయారు. డిసెంబరు 31వ తేదీనే సుమారు రూ.10 కోట్ల విలువైన మద్యం గుటకేసేశారు. 2016 డిసెంబరులో మద్యం విక్రయాలతో పోల్చితే 2017 డిసెంబరులో 37 శాతం మద్యం అదనంగా లాగించేశారు.

సాక్షి, రాజమహేంద్రవరం:

నూతన సంవత్సరం ప్రారంభ వేళ జిల్లాలో మద్యం విక్రయాలు హోరెత్తాయి. మద్యపానం, బిర్యాని, డీజే పార్టీలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కాకినాడ, రాజమహేంద్రవరం నగరాలతోపాటు అమలాపురం, పెద్దాపురం, పిఠాపురం వంటి పట్టణాలు, గ్రామాల్లో నూతన సంవత్సర ప్రారంభ సందడి కనిపించింది. పార్టీలతో యువత సందడి చేసింది.

పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించకపోవడంతో మందు బాబులకు స్వేచ్ఛ లభించినట్టయింది. డిసెంబర్ 31న ఒక్కరోజే జిల్లాలో రూ.10 కోట్లు విలువైన మద్యం తాగేశారు. డిసెంబర్ 31, జనవరి 1వ తేదీల్లో అర్ధరాత్రి ఒంటిగంట వరకు మద్యం అమ్మకాలు జరిపేందుకు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. జిల్లాలోని 524 మద్యం దుకాణాలు, 38 బార్ల ద్వారా డిసెంబర్ 31న

- మిగతా 2లో



ఆ నిధులొస్తే మహా ప్రసాద్ మే

- కేంద్ర ప్రభుత్వ టూరిజం అభివృద్ధి ఆలయాల్లో శ్రీ సత్యదేవుని ఆలయం ఎంపిక
- కేంద్రం నుంచి నేరుగా జిల్లా కలెక్టర్‌కు నిధులు
- దేవస్థానంతోపాటు గ్రామం అభివృద్ధి జరిగే అవకాశం

అన్నవరం (ప్రత్తిపాడు):

కేంద్ర ప్రభుత్వం 2014–15 బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన 'ప్రసాద్' పథకం కింద అభివృద్ధి చేయడానికి ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం కూడా ఎంపికవడంతో భక్తుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. రూ.40 కోట్ల వరకూ ఈ పథకం కింద నిధులు

- మిగతా 2లో

ఏమి చేస్తిరి... మళ్లీ వస్తిరి

సాక్షి ప్రతినిధి, కాకినాడ:

'జన్మభూమి–మా ఊరు' కార్యక్రమాన్ని పండగలా జరపాలని సీఎం ఆదేశించారు. సమస్యలు పరిష్కారం కానప్పుడు, సంక్షేమ పథకాలు అందజేయలేనప్పుడు పండగ ఎలా చేస్తామని అధికారులు అంతర్మథనం చెందుతున్నారు. జన్మభూమి కార్యక్రమం వచ్చిన ప్రతిసారీ తమకొక సవాల్‌గా మారిందని...ఈ సారి ఆ గండం ఎలా గట్టెక్కుతామనే భయంతో అధికారులంతా ఉన్నారు. 2015 జన్మభూమిలో వచ్చిన అర్జీలు న్యాయం చేయకపోవడంతో 2016లో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. 2016 జన్మభూమిలో వచ్చిన అర్జీలకు మేలు చేయకపోవడంతో 2017లో తీవ్ర ప్రతిఘటన చవిచూశారు. గతేడాది వచ్చిన అర్జీలకు మోక్షం చూపకపోవడంతో ఇప్పుడే పరిస్థితిని ఎదుర్కొంటామేమోనని అధికారులకు వణుకు పట్టుకుంది. ఈసారి నిరసనలు మరింత ఎక్కువవుతాయన్న నిఘా సంస్థల సమాచారంతో అధికార యంత్రాంగం కూడా మల్లగుల్లాలు పడుతోంది.

గత జన్మభూమిలో పలు శాఖల అర్జీల అంకెల గారడీ

శాఖ పేరు	వచ్చిన అర్జీలు	పరిష్కారమైన అర్జీలు
గృహ నిర్మాణ శాఖ	20,050	20,047
బీసీ కార్పొరేషన్	137	136
అటవీ శాఖ	242	241
పంచాయతీరాజ్ ఇంజినీరింగ్	272	272
ఎన్‌ఆర్‌ఈజీఎస్	269	266
పంచాయతీరాజ్	2471	2464
ఏపీఈపీడీసీఎల్	138	138
మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్	2563	2562
రెవెన్యూ శాఖ	30161	30156
రూరల్ వాటర్ సప్లై	1722	1721
సెర్ప్	19503	19299
సర్వే సెటిల్మెంట్	118	118
సివిల్ సప్లయిస్	18043	18403

- రాంబాబు (పేరు మార్చాం...అర్జీదారుని అసలు పేరు ఇస్తే వేధింపులుంటాయి) అనే వ్యక్తి గత జన్మభూమిలో పింఛను కోసం అర్జీ దాఖలు చేశారు. దానిపై ఇంతవరకూ స్పందన లేదు. మళ్లీ జన్మభూమి వచ్చేయడంతో హుటాహుటిన ఆ అర్జీని క్లియర్ చేసే పనిలో పడ్డారు. ప్రభుత్వం కొత్తగా పింఛన్లు విడుదల చేయలేదని, అవి వచ్చాక పరిశీలిస్తామని అర్జీదారునికి సమాధానం ఇచ్చారు. ఇంకేముంది ఆ అర్జీ పరిష్కారమైనట్టు నివేదికల్లో చూపించేశారు.
- సూర్యనారాయణ అనే వ్యక్తి పక్కా ఇళ్లు కోసం అర్జీ ఇచ్చాడు. మళ్లీ జన్మభూమి వచ్చేవరకు దానికి కదలిక రాలేదు. ఇప్పుడా దరఖాస్తుదారుడికి వింతైన సమాధానం ఇచ్చారు. మీ దరఖాస్తు జన్మభూమి కమిటీ పరిశీలనలో ఉందని, ఆ కమిటీ ప్రతిపాదిస్తే పరిశీలిస్తామని బదులిచ్చారు. దీంతో సదరు సూర్యనారాయణ అర్జీ పరిష్కారమైపోయిందని నివేదికల్లో చూపించారు.

పింఛను, ఇళ్లకోసమే కాదు రేషన్‌కార్డు, పట్టాదారు పుస్తకాలు, రైతు రుణ మాఫీ, బ్యాంకు రుణాలు, వడ్డీ రాయితీ, పెట్టుబడి రాయితీ, కార్పొరేషన్ రుణాలు, కుళాయి కనెక్షన్లు తదితర వాటి కోసం వచ్చిన అర్జీలన్నింటికీ ఇదే ఫార్ములా పాటించారు. అర్జీ పరిశీలన, సమాధానం ఇవ్వడమే పరిష్కారంగా చూపించేశారు. ఈ రకంగా జిల్లాలో గతేడాది జన్మభూమిలో 95,884 అర్జీలు రాగా వాటిలో 95,854 పరిష్కరించినట్టు నివేదికల్లో పొందుపరిచారు. ఈ అంకెల ఆధారంగా వచ్చిన అర్జీల్లో 99.97 శాతం పరిష్కారమైపోయినట్టు అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. ఇదేంటని అధికారులను అడిగితే ప్రభుత్వం కొత్తగా కేటాయిస్తే కదా తామేదైనా చేయగలం...ఏమీ లేనప్పుడు ఏం చేస్తామని దాటవేస్తున్నారు. అర్జీని పరిశీలించి, సమాధానం ఇవ్వడమే తమ దృష్టిలో పరిష్కారమని చెబుతున్నారు.

గత నాలుగేళ్లుగా చేస్తున్నదిదే...

టీడీపీ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి నిర్వహిస్తున్న జన్మభూమిలో వచ్చిన అర్జీలన్నింటికీ ఇదే రకంగా వ్యవహరిస్తున్నారు. వచ్చిన అర్జీలకు మోక్షం కలగకుండానే చెత్తబుట్టలో పడిపోతున్నాయి. కానీ, ప్రజలు ఆశావహ దృక్పథంతో ప్రతిసారీ అర్జీలు ఇస్తున్నారు. ప్రభుత్వం ఏదో ఒకటి చేస్తుందని ఆశతో మళ్లీ మళ్లీ అర్జీలు దాఖలు చేస్తున్నారు. కానీ లిటిగేషన్‌తో వాటిపై దాటవేస్తూ ప్రజల్ని మభ్యపెడుతూ వస్తున్నారు. అందుకనే జన్మభూమిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఏటా దాని తీవ్రత పెరుగుతోంది. జన్మభూమికి గైర్హాజరవడం, బాయ్‌కాట్ చేయడం, బహిష్కరించడం, నిలదీయడం, ప్రశ్నించడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. చెప్పాలంటే ఉద్రిక్త పరిస్థితులు నెలకుంటున్నాయి. శాంతి భద్రతల సమస్య రావడంతో పోలీసు బందోబస్తు మధ్య 'మమ' అనిపించేస్తున్నారు. ఈసారి కూడా అదే పరిస్థితి పునరావృతమయ్యేలా ఉంది. ఎందుకంటే గత జన్మభూమిలో ఇచ్చిన అర్జీలకు ఇప్పటికీ మోక్షం కలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. గ్రామ సభలు నిర్వహిస్తే నిలదీసేందుకు ఎదురు చూస్తున్నారు. గ్రామాల్లోకి వస్తే వారి సంగతి చూస్తామంటూ కొన్నిచోట్ల హెచ్చరికలు చేస్తున్నారు. దీనికితోడు కొత్తగా మంజూరైన పింఛన్లు, ఇళ్లు, కార్పొరేషన్ రుణాలను 'పచ్చ' కండువా వేసుకున్నోళ్లకే ఇస్తుండటంతో ప్రజలు మరింత రగిలిపోతున్నారు. తమ వద్దకు వచ్చే అధికారుల్ని నిలదీయాలని ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో జన్మభూమి గ్రామసభలు ఉద్రిక్తంగా మారే అవకాశం ఉంది. ఆ సమాచారంతో నిఘా వర్గాలు కూడా అధికారులను అప్రమత్తం చేసినట్టు తెలిసింది. జన్మభూమి గ్రామసభలు తమకు ప్రాణసంకటంగా మారాయని అధికార వర్గాలు ఆందోళన చెందుతున్నాయి.

టీడీపీ పాలనపై అందరిలో అసంతృప్తి

వైఎస్సార్ సీపీ అమలాపురం పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు బోస్

పి.గన్నవరం అభ్యర్థిగా చిట్టిబాబు పేరు ఖరారు



సమావేశంలో మాట్లాడుతున్న బోస్

మామిడికుదురు (పి.గన్నవరం): టీడీపీ పాలనపై సామాన్యుల నుంచి కోటీశ్వరుని వరకూ ప్రతి ఒక్కరూ అసంతృప్తితో ఉన్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అమలాపురం పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. పి.గన్నవరం నియోజకవర్గ పార్టీ విస్తృతస్థాయి సమావేశం సోమవారం కో ఆర్డినేటర్ కొండేటి చిట్టిబాబు అధ్యక్షతన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము స్వగృహం వద్ద జరిగింది. ముఖ్య అతిథిగా బోస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి రావడమే పరమావధిగా 2014 ఎన్నికల్లో 640 హామీలు ఇచ్చిన చంద్రబాబు వాటిలో ఏ ఒక్కటీ అమలు చేయకుండా ప్రజలను మోసగించారన్నారు. సామాన్యులు, ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు, కోటీశ్వరులు ఇలా అన్ని వర్గాల ప్రజలు టీడీపీ పాలనపై విసుగు చెందారన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో అన్ని వర్గాల ప్రజలూ పొందారని, నాటి జనరంజక పాలననే ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పి.గన్నవరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా కొండేటి చిట్టిబాబు పేరును అధిష్టానం ఖరారు చేసిందని బోస్ ప్రకటించారు. పార్టీ శ్రేణులు ఎటువంటి అరమరికలూ లేకుండా పార్టీ విజయం కోసం సమన్వయంతో పని చేయాలని పార్టీ యువజన విభాగం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు జక్కంపూడి రాజా సూచించారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణలో పి.గన్నవరం నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని పీఏసీ సభ్యుడు కుడుపూడి చిట్టబ్బాయి పేర్కొన్నారు. జెడ్పీ ప్రతిపక్ష నేత సాకా ప్రసన్నకుమార్, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి, పార్టీ నాయకులు మిండగుదిటి మోహనరావు, కర్రి పాపారాయుడు, చెల్లుబోయిన శ్రీను, మట్టపర్తి శ్రీనివాసరావు, నక్కా వెంకటేశ్వరరావు, కొమ్ముల కొండలరావు, దొమ్మేటి వెంకటశివరామన్, కొమ్ముల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

'నిషా'రెత్తించారు

▶ మొదటి పేజీ తరువాయి

10,647 కేసుల ఇండియన్ మేడ్ లిక్కర్ (ఐఎంఎల్), 5,666 కేసులు బీర్లు అమ్ముడయ్యాయి. కాకినాడ యూనిట్ పరిధిలో 3,943 కేసుల ఐఎంఎల్, 2,870 కేసుల బీర్లు, రాజమహేంద్రవరం యూనిట్ పరిధిలో 3,077 కేసుల ఐఎంఎల్, 1435 కేసులు బీర్లు, అమలాపురం యూనిట్ పరిధిలో 3,327 కేసుల ఐఎంఎల్, 1361 కేసుల బీర్లు విక్రయించారు. వీటి మొత్తం విలువ రూ.10 కోట్లుగా తేలింది. గత ఏడాది (2016) డిసెంబర్ నెల కన్నా 2017 డిసెంబర్‌లో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. 2016 డిసెంబర్ నెలలో జిల్లాలో 3,30,037 కేసుల ఐఎంఎల్, 1,28,576 కేసుల బీర్లు విక్రయాలు జరగ్గా 2017 డిసెంబర్ నెలలో 3, 50,698 కేసులు ఐఎంఎల్, 1,76,984 కేసులు బీర్లు అమ్ముడయ్యాయి. బీర్లు అమ్మకాలు 37 శాతం పెరగ్గా లిక్కర్ విక్రయాలు 6 శాతం పెరిగాయి. 2016 డిసెంబర్ నెల మొత్తంలో రూ. 129 కోట్ల విలువైన అమ్మకాలు జరగ్గా 2017 డిసెంబర్‌లో 170.93 కోట్ల అమ్మకాలు (32 శాతం అదనం) జరగడం విశేషం.

ఆ నిధులొస్తే మహా 'ప్రసాద్' మే

▶ మొదటి పేజీ తరువాయి

మంజూరయ్యే అవకాశం ఉండడంతో ఆ నిధులతో అన్నవరం దేవస్థానంతోపాటు కొండదిగువన అన్నవరం గ్రామం కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

ఎంపిక ఇలా...

ఈ పథకం కింద మొదటి దశలో అమృత్‌సర్, అజ్మీర్, ద్వారక, మధుర, గయ, వారణాశి, పూరి, అమరావతి, కంచీపురం, వెల్లంకని, కేదార్‌నాధ్, గౌహతిలను ఎంపిక చేశారు. రెండో దశలో రాష్ట్రంలోని తిరుపతి, శ్రీశైలం ఎంపికవగా, మూడో దశలో అన్నవరం ఎంపికైంది.

ఈ పథకం కింద చేపట్టే పనులు...

పర్యాటకుల కోసం ఆధునిక వసతులతో కూడిన సత్రాలు, అతిథి గృహాల నిర్మాణం, సులభ్ కాంప్లెక్స్ వంటి టాయిలెట్స్, వెయిటింగ్ రూమ్స్, సంబంధిత పుణ్యక్షేత్రానికి భక్తులు, పర్యాటకులు విచ్చేసే బస్ స్టేషన్, రైల్వే స్టేషన్‌లలో వసతుల కల్పన. నాణ్యమైన విద్యుత్తు నిరంతర ప్రసారం ఉంటుంది. పర్యాటకులకు పుణ్యక్షేత్రం గురించి పూర్తి వివరాలతో కూడిన బుక్‌లెట్స్ ముద్రణ, సమాచార కార్యాలయాల ఏర్పాటు, రైల్వే, రోడ్, ఇతర ట్రాన్స్‌పోర్టు సదుపాయాలను పెంచడం, బస్టాండ్, రైల్వే స్టేషన్లో అదనపు భవనాలు నిర్మాణాలు సాకారమవుతాయి. పర్యాటకులు సందర్శించే దేవాలయాలు, ఇతర కట్టడాలకు రంగు రంగుల దీపాలతో విద్యుత్తు అలంకరణ, చుట్టుపక్కల ప్రదేశాల్లో పర్యటించేందుకు అవసరమైన వాహనాల ఏర్పాటు, ఆ వాహనాల కోసం పలుచోట్ల మెకానిక్ షెడ్లు, పెట్రోల్, డీజిల బంకులు ఏర్పాటు చేస్తారు. వాహనాల పార్కింగ్‌కు స్థలం కేటాయింపు, అభివృద్ధి, బస్‌స్టేషన్, రైల్వేస్టేషన్ నుంచి ఆలయానికి వెళ్లేందుకు రోడ్లను అభివృద్ధి చేయడం, డ్రైన్లు నిర్మాణం, మంచినీటి సదుపాయం కల్పిస్తారు. ఉద్యానవనాల ఏర్పాటు, రోడ్డు పక్కల మొక్కల పెంపకం, చెత్త వేయడానికి చెత్త బుట్టలు ఏర్పాటు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు, ఆసుపత్రులు ఏర్పాటు, వాటిలో 24 గంటలు సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకుంటారు. కమ్యూనికేషన్ సదుపాయాల కోసం టెలిఫోన్ బూత్‌లు, సెల్ టవర్లు నిర్మాణం, వైఫై హాట్ స్పాట్‌లు ఏర్పాటు చేస్తారు.

సాంస్కృతిక, వారసత్వ ప్రదర్శనలకు నిధులు...

సాంస్కృతిక, సంప్రదాయ ప్రదర్శనలు, వారసత్వ సంపద పరిరక్షణ చర్యలకు నిధులు మంజూరుతోపాటు చారిత్రక భవనాల పరిరక్షణ, మ్యూజియంలు పరిరక్షణకు నిధులు మంజూరవుతాయి.

కేంద్ర టూరిజం మంత్రి ఆధ్వర్యంలో స్క్రీనింగ్ కమిటీ...

ప్రసాద్ పథకం కింద నిధులు మంజూరు చేసేందుకు కేంద్ర టూరిజం శాఖా మంత్రి అధ్యక్షతన ఒక స్క్రీనింగ్ కమిటీని నియమించారు. అందులో టూరిజం శాఖ ఉన్నతాధికారులు సభ్యులుగా ఉంటారు. జిల్లా కలెక్టర్‌కు స్క్రీనింగ్ కమిటీ అందజేసిన ప్రాజెక్ట్ రిపోర్టు పరిశీలించి నిధులు మంజూరు చేస్తుంది. ఆ తరువాత టెండర్లు పిలవడం, ఆ పనులు అప్పగించడం వంటివి కలెక్టర్ చేస్తారు. ఆ పనుల పర్యవేక్షణ మాత్రమే దేవస్థానం అధికారులకు అప్పగిస్తారు.

అన్నవరం దేవస్థానం అభివృద్ధికి ఇదో మంచి అవకాశం...

ఈ ప్రసాద్ పథకం కింద చేపట్టనున్న అభివృద్ధి పథకాలన్నీ దేవస్థానానికి అవసరమైనవే కావడంతో ఎంత త్వరగా ఇది అమలైతే అంతా మంచిదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీనికితోడు రైల్వే స్టేషన్, బస్‌స్టేషన్‌లో అదనపు సదుపాయాలు, రోడ్ల విస్తరణ, విద్యుద్దీకరణ వంటివి గ్రామాభివృద్ధికి దోహదపడేవే. వీటితోపాటు గ్రామంలో ఉపాధి అవకాశాలు మెరుగయ్యే అవకాశం ఉంటుంది.

ఘనంగా శౌర్య దివస్

రాజమహేంద్రవరం కల్చరల్:

అస్పృశ్యతను నిరసిస్తూ మహారాష్ట్రలో మహర్లు చేసిన భీమా కొరేగావ్ యుద్ధం విజయోత్సవం సోమవారం లీగల్ అసిస్టెన్స్ ఫర్ వీకర్స్ సెక్షన్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్‌లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా బి.ఎస్.ఎన్.ఎల్ ఎ.జి.ఎం. సి.హెచ్.సుబ్బారావు మాట్లాడుతూ 200 సంవత్సరాలక్రితం పూణేలోని 2వ బాజీరావు పీష్వాసైన్యంతో మహర్లు వీరోచితంగా పోరాడి విజయం సాధించిన దినంగా శౌర్యదివస్‌ను 1927 నుంచి ఏటా జనవరి ఒకటో తేదీన జరుపుకుంటున్నారని తెలిపారు. అంబేద్కరిస్టు పావన్ మాట్లాడుతూ అణచివేతకు వ్యతిరేకంగా, సమానత్వంకోసం జరిగిన మహర్ల పోరాటం చిరస్మరణీయమైనదన్నారు. ప్రముఖ న్యాయవాది మర్రి బాబ్జి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముత్తాబత్తుల అర్జునరావు, కోరుకొండ చిరంజీవి, తాళ్ళూరి బాబు రాజేంద్రప్రసాద్, డాక్టర్ గూటం స్వామి, డాక్టర్ సి.హెచ్.కూర్మయ్య పాల్గొన్నారు.

అంటించేశారు..



జాతీయ రహదారిని చేర్చి ఉన్న మూడు పాకలను దహనం చేసిన దృశ్యం

- పేట్రేగిన ఆకతాయిలు
- మూడు తాటాకిళ్లు, నాలుగు దుకాణాలు, గడ్డివాము దహనం
- రూ.6.75 లక్షల ఆస్తి నష్టం
- నిఘా లోపించిన పోలీసు వ్యవస్థ



జీఎస్ఎల్ సమీపంలో కాలిపోయిన కిళ్లీ, ఫ్యాన్సీ దుకాణం

రాజానగరం: నూతన సంవత్సర వేడుకల్లో అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు యథేచ్ఛగా సాగడంతో మద్యం సేవించి, పేట్రేగిన ఆకతాయిలు కొందరు రోడ్ల పక్కన ఉన్న పూరిగుడిసెలకు, దుకాణాలకు నిప్పు పెట్టి, తమ వికృత చేష్టలను ప్రదర్శించారు. వివరాల్లోకి వెళితే.. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెలవారుజాము వరకు రాజానగరం, చక్రద్వారబంధం, సూర్యారావుపేటలలో నాలుగు ప్రాంతాల్లో జరిగిన అగ్ని ప్రమాదాల్లో మూడు తాటాకిళ్లు, నాలుగు చిరువర్తక దుకాణాలతోపాటు ఒక గడ్డివాము దహనమై సుమారు 6.75 లక్షల మేరకు ఆస్తి నష్టం వాటిల్లింది. నాలుగు కుటుంబాలు రోడ్డున పడ్డాయి. విషయం తెలుసుకున్న రాజమహేంద్రవరంలోని అగ్ని మాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలాలకు చేరినా అప్పటికే జరగాలిన్దంతా జరిగిపోయింది. నూతన సంవత్సర వేడుకల్లో మద్యం సేవించిన కొంతమంది ఆకతాయిలే అర్ధరాత్రి ఈ చర్యలకు పాల్పడ్డారని, బాధితులు ఆరోపిస్తున్నారు. పోలీసు గస్తీ పెద్దగా లేకపోవడం వల్లే ఈ ప్రమాదాలు జరిగాయని వారు వాపోతున్నారు.

నాలుగు దుకాణాలు దగ్ధం

జీఎస్ఎల్ జనరల్ ఆస్పత్రికి చేరువలో పితాని వెంకటరమణ పొట్టకూటి కోసం బడ్డీపై పాక వేసుకుని కిళ్లీ, ఫ్యాన్సీ దుకాణం నిర్వహిస్తున్నాడు. ఈ దుకాణంలో సుమారు రూ.రెండు లక్షల వ్యయంగల సామగ్రి, ఫ్రిజ్, బడ్డీ, ఫ్యాన్లు, కూలర్, 15 కేసుల కూల్ డ్రింక్స్ మంటలకు ఆహుతయ్యాయి.

రాజానగరం పంచాయతీ కార్యాలయానికి ఎదురుగా రోడ్డు ప్రక్కన ఉన్న నైదాని రాంబాబు, కిళ్లీ దుకాణం, పీవీ రమణ సైకిలు షాపు, సుందరపల్లి సత్తిబాబు బార్బర్ షాపులు కూడా మంటలకు ఆహుతై రూ.2.3 లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. దుకాణాలను మూసి వేసి ఇంటికి వెళ్లడంతో తాము ప్రాణాలతో మిగిలామని బాధితులు అంటున్నారు. వీటితోపాటు సూర్యారావుపేటలో రోడ్డు పక్కన వేసిన ఉన్న గడ్డి వాముకు కూడా ఆకతాయిలు నిప్పు పెట్టారు.

సీసీ పుటేజ్‌ల సాయంతో దర్యాప్తు

ఈ అగ్ని ప్రమాదాలకు కారకులైన వారిని ఎట్టి పరిస్థితిలోనూ వదలవద్దని స్థానిక ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ పోలీసులను ఆదేశించారు. గ్రామంలో పలు కూడళ్లలో ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డయిన పుటేజీలను పరిశీలించి, కారకులైన వారిని పట్టుకోనే విధంగా దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు. బాధితులకు సోమవారం ఆయన పరామర్శించారు.

కట్టుబట్టలతో వీధిన పడ్డారు..



కాలిపోయిన కరెన్సీ నోట్లను చూపిస్తున్న భాదితురాలు

రాజానగరంలోని లెనోరా కళాశాలకు ఎదురుగా జాతీయ రహదారిని చేర్చి కొంతమంది నిరుపేదలు పూరిపాకలు వేసుకుని జీవిస్తున్నారు. రెక్కాడితేగాని డొక్కాని వీరంతా రోడ్డు పక్కన పాకలు వేసుకుని పిల్లా పాపలతో నివాసం ఉంటున్నారు. అర్ధరాత్రి దాటిన తరువాత జరిగిన ఈ ప్రమాదంలో బొడ్డు బూరమ్మ, నెల్లూరి వెంకటలక్ష్మి, గెట్టా పార్వతి, జామ వరలక్ష్మి నివాసం ఉంటున్న మూడు పాకలు మంటలకు దహనమయ్యాయి. నెల్లూరి వెంకటలక్ష్మి ఇంటిలో రూ. వేలు నగదు, అర కాసు బంగారంతోపాటు బట్టలు, వంట పాత్రలు, నిత్యావసర వస్తువులు కాలిబూడిదయ్యాయి. అలాగే ఆ ఇంటి పక్కనే ఉన్న పార్వతి కోడలు రెండు వారాల క్రితమే ఓ పాపకు జన్మనిచ్చింది. ఆ పాపను తీసుకుని వారు ప్రాణాలతో బయటపడ్డారు. ఇక్కడ రూ. ఐదు వేలు నగదు, అరకాసు బంగారం, లో ఉన్న టీవీ, ఫ్యాన్లు, వంట సామగ్రి కాలిపోయాయి. అదే ఇంటిలో ఉంటున్న బొడ్డు బూరమ్మ, మరో ఇంటిలో ఉంటున్న జామ వరలక్ష్మి ఇళ్లల్లోనూ సుమారు నాలుగు వేల నగదుతోపాటు ఇంటి సామగ్రి కాలిపోయి ఎందుకు పనికి రాకుండా పోయింది.

దొరికినట్టేనా..!

- మౌజన్ ఫరూక్ హత్య కేసులో అనుమానితుడుని అదుపులోకి తీసుకున్న అర్బన్ జిల్లా పోలీసులు
- గోప్యంగా విచారణ

రాజమహేంద్రవరం రూరల్: లాలాచెరువులోని నూరాని మసీదులో మౌజన్ ఫరూఖ్ హత్యకేసులో అనుమానితుడుని రాజమహేంద్రవరం అర్బన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గుంతకల్లు పోలీసులు ఆ అనుమానితుడిని ప్రకాశం జిల్లా ఉరవకొండలో అదుపులోకి తీసుకుని రాజమహేంద్రవరం అర్బన్ పోలీసులకు అప్పగించినట్టు తెలిసింది. గతేడాది డిసెంబర్ 29న హత్యకు గురైన మౌజన్ ఫరూక్ కేసును రాజమహేంద్రవరం అర్బన్ పోలీసులతో పాటు, రాష్ట్రం పోలీసు ఉన్నతాధికారులు ఛాలెంజింగ్‌గా తీసుకున్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, సీసీ కెమేరాలు పుటేజీ ఆధారంగా అనంతపురం జిల్లా గుంతకల్లు ప్రాంతానికి చెందిన పాతనేరస్తుడు మణిరత్నం ఎలియాస్ మణి అనుమానితుడిగా భావించారు.

దీంతో అతడిని గుంతకల్లు పోలీసులు సోమవారం ప్రకాశం జిల్లా ఉరవకొండలో అదుపులోకి తీసుకుని రాజమహేంద్రవరం అర్బన్ ఎస్పీ రాజకుమారికి అప్పగించినట్టు పోలీసువర్గాల చెప్పడంతోపాటు, స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విలేకరులకు తెలిపారు. అయితే ఈ విషయాన్ని రాజమహేంద్రవరం అర్బన్ ఎస్పీ, ఇతర పోలీసు అధికారులు గోప్యంగా ఉంచుతున్నారు.

అవిడిలో ఇరువర్గాల ఘర్షణ..

అంబేడ్కర్, రంగా విగ్రహాల ధ్వంసం



అవిడిలో ఇరువర్గాలతో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసన్నకుమార్

కొత్తపేట: మండలంలోని అవిడి గ్రామంలో రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణ నేపథ్యంలో గుర్తు తెలియని వ్యక్తులు బీఆర్ అంబేడ్కర్, వంగవీటి మోహనరంగా విగ్రహాలు ధ్వంసం చేశారు. ఎస్సై డి.విజయకుమార్ కథనం ప్రకారం.. డిసెంబర్ 31ను పురస్కరించుకుని అర్ధరాత్రి 12 గంటల సమయంలో అవిడి ప్రధాన గ్రామం సెంటర్‌లో పలువురు వ్యక్తుల మధ్య ఏర్పడిన వివాదం ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారితీసింది. ఈ సంఘటనలో ఒక వర్గానికి చెందినచిల్లి సురేష్‌కుమార్, మరో వర్గానికి చెందిన ఎరుబండి సత్తిపండు గాయపడ్డారు. ఇరువర్గాలకు చెందిన రెండు మోటారు సైకిళ్లు ధ్వంసమయ్యాయి.ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరకొట్టారు. క్షతగాత్రులను కొత్తపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందారు.

కేసులు నమోదు

ఒక వర్గానికి చెందిన బాధితుడు చిల్లి సురేష్‌కుమార్ ఫిర్యాదు మేరకు సూరపు రాజా మరికొంతమందిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు, మరో వర్గానికి చెందిన ఎరుబండి సత్తిపండు ఫిర్యాదుపై అజ్జరపు వెంకటేష్‌తో పాటు మరికొంత మందిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై విజయకుమార్ తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహాలు ధ్వంసం చేయడంపై కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.

విగ్రహాలను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



ధ్వంసమైన రంగా విగ్రహం




ధ్వంసమైన అంబేద్కర్ కుడి చేయి భాగం

అవిడి గ్రామంలోని గ్రామ రెవెన్యూ కార్యాలయం వద్ద బీఆర్ అంబేడ్కర్, వంగవీటి మోహనరంగా విగ్రహాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు.అంబేడ్కర్ నిలువెత్తు విగ్రహం కుడి చేయి విరగ్గొట్టి ధ్వంసం చేయగా రంగా బస్ట్ సైజు విగ్రహాన్ని పూర్తిగా పెకలించి కిందపడేశారు. సోమవారం తెల్లవారు జామున ఈ విగ్రహాల ధ్వంసం సంఘటన జరుగగా, ఉదయం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అమలాపురం డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్, రావులపాలెం సీఐ బి.పెద్దిరాజు, ఎస్సై డి విజయకుమార్, తహసీల్దార్ ఎన్.శ్రీధర్ సంఘటన స్థలానికి చేరుకుని విగ్రహాలను పరిశీలించారు. సమగ్ర దర్యాప్తు జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ప్రసన్నకుమార్ అన్నారు.

ఆయన ఆదేశాల మేరకు కాకినాడ నుంచి డాగ్‌స్క్వాడ్ రాగా సంఘటన స్థలం నుంచి లింగాల చెరువుపేటలో కమ్యూనిటీ హాలు వరకూ వెళ్లి ఆగింది. అధికారుల సమక్షంలో ఇరువర్గాల గ్రామ పెద్దలు సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని నిర్ణయించారు.

ఓఎన్‌జీసీ గ్యాస్ లీకై..



గ్యాస్ అదుపు అనంతరం ఏర్పడిన భారీ గొయ్యి

తూర్పుపాలెం (మలికిపురం): తుపాను తగ్గిన అనంతరం ఏర్పడినట్టుగా ప్రశాంతంగా, మౌనంగా ఉన్న ఈ దృశ్యాలు తూర్పుపాలెం గ్రామంలోనివి. గ్రామ ప్రజలంతా సోమవారం నూతన సంవత్సర వేడుకల్లో మునిగి ఉండగా ఉదయం 11 గంటలకు గ్రామంలోని నివాస ప్రాంతం సమీపంలో భారీ పేలుడు సంభవించింది. పెద్ద శబ్దంతో గ్యాస్ లీకై పైకి ఎగ జిమ్ముతుంటే గ్రామ ప్రజలు పరుగులు తీశారు. సుమారు రెండు గంటలకు పైగా ఏం జరిగిందో, ఏం జరగబోతోందో తెలియక గ్రామస్తులు ఆందోళన చెందారు. ఎట్టకేలకు ఓఎన్జీసీ సిబ్బంది ఆ ప్రాంతంలోని అన్ని బావులను మూసి వేయడంతో గ్యాస్ కంట్రోలై ప్రశాంత వాతావరణం నెలకొంది. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. గ్యాస్ భారీగా లీకైంది కాని, ఫైర్ కాకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది.



గ్యాస్ తీవ్రతకు సాక్ష్యం ... దెబ్బ తిన్న సరుగుడు చెట్లు

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

జన్మభూమిలో కళాజాతాలు

కాకినాడ రూరల్: ఈనెల రెండో తేదీ నుంచి 11వతేదీ వరకు జరగనున్న జన్మభూమి కార్యక్రమంలో ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు ప్రత్యేక భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కళాజాతాలను ఏర్పాటు చేస్తున్నట్టు రాజమహేంద్రవరంలోని విజయ శంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్‌వీ ప్రసన్నకుమారి సోమవారం సాయంత్రం కాకినాడలో తెలిపారు. ఈ కళాజాతా టీములు మండల టీములతో కలసి జన్మభూమి గ్రామసభల్లో ప్రదర్శనలిస్తారన్నారు. నియోజకవర్గానికి ఒక కళాజాతా టీము ప్రదర్శన ఇస్తారన్నారు.

కాకినాడ రాజా ట్యాంకు వద్ద జన్మభూమి స్ఫూర్తి కేంద్రం

కాకినాడ రాజా ట్యాంకు వద్ద ఏర్పాటు చేసిన జన్మభూమి స్ఫూర్తి కేంద్రంలో రెండో తేదీ మంగళవారం కాకినాడకు చెందిన కూచిపూడి కళాకారులు బి. సత్యనారాయణ బృందం, తోలు బొమ్మల కళాకారులు టీఎన్‌మూర్తి బృందం ఈ ప్రదర్శనలు ఇస్తారని, ప్రతి రోజూ సాయంత్రం ఐదు గంటల నుంచి ఈ ప్రదర్శనలు జరుగుతాయని ప్రసన్నకుమారి వివరించారు. నియోజకవర్గాల వారీగా వివిధ కళారూపాలను నిర్వహించే టీమ్ లీడర్ల వివరాలను ఆమె ప్రకటించారు.

సాంకేతికతతో అరాచక శక్తులను అడ్డుకోవాలి

వీడియో కాన్ఫెరెన్స్‌లో సీఎం చంద్రబాబు


కాకినాడ రూరల్:

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో రాష్ట్రంలో హింసాత్మక ధోరణులు, అరాచక శక్తులను సమర్థవంతంగా అరికట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలీసు, సివిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం పోలీస్, ఇంటిలిజెన్స్, సీఐడీ అధికారులు, జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. రాజమహేంద్రవరంలో మసీదులో మౌజన్ హత్య, న్యూఇయర్ వేడుకల మిషతో అల్లరి మూకలు విజయవాడలో అంబేడ్కర్, రంగా విగ్రహాలను పాడు చేయడం వంటి దుశ్చర్యల వల్ల విద్వేషాలు ప్రబలి, ఉద్రిక్త వాతావరణం ఎదురైందన్నారు. ఇటువంటి సంఘటనలు రాష్ట్ర అభివృద్ధి, నవ నిర్మాణాలకు ప్రతిబంధకాలుగా నిలుస్తున్నాయని హెచ్చరించారు. ఇట్టి చర్యలకు పాల్పడుతున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించి విద్రోహ శక్తులకు గట్టి హెచ్చరిక చేయాలని ఆదేశించారు. ప్రజలు ఎక్కువగా సంచరించే బస్, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్స్‌లో సీసీ కెమెరాలు విస్తృతంగా ఏర్పాటు చేసి, ఆర్‌టీజీ సెంటర్‌కు అనుసంధానం చేయాలని ఆదేశించారు. అనంతరం జన్మభూమి–మా ఊరు కార్యక్రమాల నిర్వహణపై కలెక్టర్లతో సమీక్షించారు.

మార్చి నెలాఖరునాటికి ఇళ్లు పూర్తికావాలి

కాకినాడ రూరల్: ఎన్టీఆర్ గ్రామీణ, పట్టణాల్లో అందరికీ ఇళ్లు (బీపీఎల్) పథకాల ద్వారా ఇళ్లు పొందిన లబ్ధిదారులందరికీ వచ్చే మార్చి మాసాంతానికి నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ కార్తికేయమిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి తన చాంబర్‌లో హౌసింగ్, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ గ్రామీణ్, పట్టణ బీపీఎల్ పథకాల కింద గృహాల కేటాయింపు ప్రభుత్వానికి ప్రతిపాదనల సమర్పణలో జిల్లా అవసరాలను అధికంగా మదింపు చేశామన్నారు. ఈ ప్రతిపాదనల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన గృహాలను గ్రౌండ్ చేయడం కష్టతరమవుతోందన్నారు. లక్ష్యాలు కుదించాలని కోరాల్సి రావడంతో పాటు ఈ అంశాల్లో జరుగుతున్న రాష్ట్రస్థాయి గృహనిర్మాణ ప్రగతి సమీక్షలో జిల్లా అట్టడుగున నిలిచే అవమానకర పరిస్థితులు ఎదురవుతున్నాయని కలెక్టర్ కార్తికేయమిశ్రా ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో గ్రామీణ్, బీఎస్‌పీ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులందరినీ ఈనెల ఎనిమిదో తేదీ లోపు ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు గుర్తించి ఇళ్లు మంజూరు చేయాలని, లబ్ధిదారులందరూ వెంటనే ప్రారంభించి మార్చి నెలాఖరునాటికి పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో జేసీ మల్లికార్జున, రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ వి.విజయరామరాజు, ఐటీడీఏ పీఓలు దినేష్‌కుమార్, అభిషిక్త వర్మ, రంపచోడవరం సబ్ కలెక్టర్ వినోద్‌కుమార్, కాకినాడ మున్సిపల్ కమిషనర్ కె.శివపార్వతి, హౌసింగ్ పీడీ జీవీప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

అంబాజీపేట కొబ్బరి మార్కెట్



కొబ్బరి రకం	ధర (రూ.లలో)
కొత్త కొబ్బరి (క్వింటాల్)	13,500 – 14,000
కొత్త కొబ్బరి (రెండో రకం)	10,000
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	13,000
గటగట (వెయ్యి)	9,000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	12,000
గటగట (వెయ్యి)	8,000
నీటికాయ	
పాత (ముక్కుడు) కాయ (వెయ్యి)	12,500–13,000
కొత్త (పచ్చి) కాయ (వెయ్యి)	12,500–13,200
కొబ్బరి నూనె (15 కిలోలు)	3,100
ఒక కిలో	250

తిరుమల సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు, రూ.50 గదులు, రూ.100 గదులు, రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం ఖాళీ లేవు.

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాదన

ఓం నమో వేంకటేశాయ

ఆక్వా మార్కెట్

వెనామీ ప్రాన్ (కిలో ఒక్కంటికి రూ.ల్లో)

20 కౌంట్	660	48-50 〃	370
22 〃	600-580	52 〃	350
25 〃	520	53-60 〃	330
26-30〃	440	62 〃	320
32-35〃	420	63-70 〃	300
36-40〃	415	72 〃	290
42-45〃	390	73-80 〃	280
46-47 〃	380	93-100 〃	240

రావులపాలెం అరటి మార్కెట్

రకం (గెల రూ.ల్లో)	కనిష్ట	గరిష్ట
కర్పూర	150	400
చక్కెరకేళీ (తెలుపు)	150	400
బుషావళి	80	300
బొంత (కూర అరటి)	200	300
అమృతపాణి	200	400
చక్కెరకేళీ (ఎరుపు)	200	500

అన్నవరం సమాచారం



సత్యదేవుని ఆలయానికి మంగళవారం విచ్చేసే భక్తులకు స్వామివారి ఉచిత దర్శనానికి గంట, ప్రత్యేక దర్శనానికి అర గంట సమయం పడుతుంది. ప్రకాష్‌సదన్ సత్రంలో 20, ఇతర సత్రాలలో 50 గదులు ఖాళీ ఉన్నాయి. స్వామివారిని సోమవారం పది వేల మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి వ్రతాలు 1,083 జరిగాయి. 25 మంది భక్తులు నిత్యకల్యాణంలో పాల్గొన్నారు. శ్రీసత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ.74 వేల విరాళాలు వచ్చాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.12 లక్షల ఆదాయం సమకూరింది.

మే ఐ హెల్ప్‌యూ ఫోన్ నెంబర్: 08868–239999

రిసప్షన్ ఫోన్ నెంబర్: 08868–238163

బుల్లితెర

W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్ ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




మూవీస్ నౌ
ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



హెచ్‌బీవో
ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్
ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



మా మూవీస్
ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం



జీ సినిమా
ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్

తూర్పుగోదావరి వాతావరణం

గరిష్టం : 29.7° / కనిష్టం : 22.1°

నేడు : చల్లని గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘా వృతం కావచ్చు. పగలు పొడిగా ఉంటుంది.
గరిష్టం : 30 డి. కనిష్టం : 21 డి.

రేపు : చల్లని గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతం కావచ్చు. నిర్మలంగా ఉంటుంది.
గరిష్టం : 30 డి. కనిష్టం : 20 డి.

గురువారం : చల్లని గాలులు వీస్తాయి. ఆకాశం మేఘా వృతం కావచ్చు. పగలు పొడిగా ఉంటుంది. రాత్రి నిర్మలంగా ఉంటుంది.
గరిష్టం : 31 డి. కనిష్టం : 19 డి.

మధురపూడి విమానాశ్రయ సమాచారం



జెట్ ఎయిర్‌వేస్ మొదటి సర్వీసు : హైదరాబాద్ నుంచి ఉదయం 9–20 గంటలకు బయలుదేరి, 10–55కు మధురపూడి వస్తుంది. తిరిగి 11–20 గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరుతుంది.

2వ సర్వీసు : హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలు దేరి, 2–20 గంటలకు మధురపూడి చేరుతుంది. తిరిగి హైదరాబాద్‌కు 2–40గంటలకు బయలుదేరుతుంది.

విచారణ కౌంటర్ 0883, 2487009

స్పైస్ జెట్ : మొదటిసర్వీసు హైదరాబాద్ నుంచి 10–10 గంటలకు బయలుదేరి, 11–05 గంటలకు మధురపూడి వస్తుంది. తిరిగి హైదరాబాద్‌కు 11–35 గంటలకు పయనమవుతోంది.

2వ సర్వీసు : చెన్నై నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలుదేరి, 2–30 గంటలకు మధురపూడి చేరుతుంది. ఇక్కడి నుంచి 3 గంటలకు బయలుదేరి, 4–15 గంటలకు చెన్నై చేరుతుంది.

విచారణ కౌంటర్ : 0883–2004002

సాక్షి
మన రాజమహేంద్రవరం సిటీ
5 తూర్పుగోదావరి | మంగళవారం | జనవరి | 2 | 2018
రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : సాక్షి రాజమహేంద్రవరం - కోటి రెడ్డి : 9010840011, రాజమహేంద్రవరం సిటీ - శేఖర్ రెడ్డి : 94915 17813, దేవీచౌక్/కల్చరల్ - సుబ్రహ్మణ్యం : 95055 04768, తాడితోట/క్రైం - సోమరాజు : 92908 70253, ఆల్కాట్‌తోట - విశ్వనాథం : 90107 46673, కోటగుమ్మం - వెంకటరావు : 99890 32426, దానవాయిపేట - దానవాయిబాబు : 93912 05745



ఇళ్లు లేవు.. పింఛన్లు రావు..



పార్టీలోకి చేరిన యువతను ఆహ్వానిస్తున్న రౌతు



రచ్చబండలో కో ఆర్డినేటర్ రౌతుకు సమస్యలు చెపుతున్న మహిళలు

- సమస్యలను ఏకరువు పెట్టిన స్థానికులు
- 36వ డివిజన్‌లో రౌతు ఆధ్వర్యంలో రచ్చబండ

దానవాయిపేట :

సొంత ఇంటి కోసం ఎన్ని దరఖాస్తులు చేసినా ఇల్లు మంజూరు కాలేదని, గతంలో రూ.200 వచ్చిన పింఛన్ వెయ్యి రూపాయలు అయినప్పటి నుంచి అసలు ఇవ్వడం లేదని పలువురు మహిళలు తమ ఆవేదనను వైఎస్సార్ సీపీ నేతలకు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే, పార్టీ సిటీ కో ఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక 36వ డివిజన్‌లో రచ్చబండ కార్యక్రమం డివిజన్ ఇన్‌చార్జి గుంటముక్కల రాజు పర్యవేక్షణలో జరిగింది. పలువురు స్థానికులు వారి సమస్యలను పార్టీ శ్రేణులకు వివరించారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, సిల్టు తొలగింపులో నగరపాలక సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా డ్రైన్‌లు పూడుకుపోయి, ఒక మోస్తరు వర్షం కురిస్తే కాలువలు నిండి, మురుగు నీరు ఇళ్లలోకి చేరుతుందని, ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని పలువురు వాపోయారు. ఈ సందర్భంగా రౌతు మాట్లాడుతూ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మజ్జి అప్పారావు, మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ, దుంగ లక్ష్మి, వివిధ విభాగాల కన్వీనర్లు పెదిరెడ్ల శ్రీనివాస్, గుదే రఘు నరేష్, సబ్బరపు సూరిబాబు, వంకాయల సత్తిబాబు, డాక్టర్ రాజశేఖర్, అందనపల్లి సత్యనారాయణ, సునీల్, వీరబ్రహ్మం, సాగర్, ప్రసాద్, బాషా, బళ్ళా రాజు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో 30 మంది యువత చేరిక

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిటీ కో ఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు ఆధ్వర్యంలో 36వ డివిజన్‌కు చెందిన సుమారు 30 మంది యువకులు పార్టీలో చేరారు. ఆయన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

నేడు వద్దిపర్తి పద్మాకర్ ప్రసంగం

రాజమహేంద్రవరం కల్చరల్: త్రిభాషా సహస్రావధాని, పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులోని ప్రణవ పీఠాధిపతి వద్దిపర్తి పద్మాకర్ మంగళవారం సాయంత్రం 6 గంటలకు కోటిలింగేశ్వరస్వామి ఆలయంలో 'గోదావరీ తీరంలో శివార్చన' అనే అంశంపై ప్రసంగిస్తారు.

అలరించిన హరిప్రియ నర్తనం



హరిప్రియ నర్తనం

రాజమహేంద్రవరం కల్చరల్: సరస్వతీఘాట్‌లోని శ్రీజ్ఞానసరస్వతీపీఠం కళావేదికపై నూతన ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా హరిప్రియ కూచిపూడి, భరత నాట్యప్రదర్శనలు ప్రేక్షకులకు కనువిందు చేసాయి. కీర్తనకు అనువైన హావభావాలతో హరిప్రియ ఆకట్టుకుంది. పీఠం మేనేజింగ్ ట్రస్టీ తోట సుబ్బారావు మాట్లాడుతూ భవిష్యత్తులో హరిప్రియ జాతీయస్థాయి గుర్తింపు పొందాలని, నాట్యరంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. పీఠం ట్రస్టీలు, కళాభిమానులు పాల్గొన్నారు.

జీఈఎఫ్‌లో నూతన సంవత్సర ఆరాధన

ఆల్కాట్‌తోట(రాజమహేంద్రవరం రూరల్): ఆల్కాట్‌తోట పోస్టాఫీసు వీధిలోని గ్రేస్ హోమ్‌లో సోమవారం నూతన సంవత్సర స్తుతి ఆరాధన ఘనంగా జరిగింది. ఆదివారం అర్ధరాత్రి నుంచే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రైస్తవ విశ్వాసులు ఏసుక్రీస్తును, గత సంవత్సర స్మృతులను జ్ఞాపకం చేసుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు చేసారు. జీఈఎఫ్ ఫౌండర్ ఇ.షడ్రక్ నూతన సంవత్సర శుభ సందేశం ఇచ్చారు. కర్ణాటకకు చెందిన ప్రకాశ్‌బాబు తనదైన శైలిలో శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు కంఠస్తం చేసిన బైబిల్ ప్రవచనాలు వినిపించి, ప్రత్యేక నృత్యస్తుతి ప్రదర్శించారు. వారికి కమలాషడ్రక్, పాల్, గిద్యోను బహుమతులు అందజేశారు. వృద్ధులకు చీరలు, ఆహారం పంచారు. సంజీవ్, విజయకుమార్, డాని, డాసీ, పాల్, అబ్రహాం, వసంత్, స్వర్ణ, సుమ, ఎస్తేరు, కమలనాథ్ పర్యవేక్షించారు. ఐఎల్‌టీడీ సెంటర్‌లో ఏపిఫానియా లూథరన్ గురుమండలంలో సంఘకాపరి రెవ.ఎస్.రమేష్‌కుమార్ ఆరాధన నిర్వహించగా, బ్రదర్ సిహెచ్ ఆనంద్‌పాల్ సందేశం అందించారు. క్వాయర్ ప్రత్యేక పాటలు ఆలపించగా, ఎన్.లిడియా, ఈదా స్వర్ణకుమార్, కొంబత్తుల హని వేదపఠనాలు నిర్వహించారు.

జన్మభూమి-మాఊరు షెడ్యూల్ విడుదల

రాజమహేంద్రవరం సిటీ : జన్మభూమి మాఊరు కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభం అవుతుందని, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలని నగర పాలక సంస్థ కమిషనర్ విజయ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం కార్యాలయంలో హేబిటేషన్ అధికారులు, కన్వీనర్, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. జన్మభూమి మా ఊరు సభలు 2 నుంచి 6 వరకూ రోజుకు ఎనిమిది డివిజన్‌లలో, 9న 6 డివిజన్‌లలో, 10న నాలుగు డివిజన్‌లలో నిర్వహించనున్నట్లు తెలిపారు. సభలను సజావుగా నిర్వహించి ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించాలన్నారు. గృహాలకు వస్తున్న దరఖాస్తులు పరిశీలించి కంప్యూటర్‌లో సిద్ధః చేయాలన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సహకరించండి

రాజమహేంద్రవరం సిటీ : స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో ఉపాధ్యాయులంతా తమ వంతు సహకారం అందించాలని కమిషనర్ విజయరామరాజు కోరారు. సోమవారం నగర కార్యాలయంలో ఏపీటీఎఫ్ నూతన క్యాలెండర్, వాల్‌పోస్టర్‌ను కమిషనర్ విజయరామరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పయ్యశాస్త్రి, నగర శాఖ కార్యదర్శి సత్యనారాయణ, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ విభాగంలో తొలి మహిళా వైట్‌కోట్ కానిస్టేబుల్

రాజమహేంద్రవరం క్రైం: రాజమహేంద్రవరం పోలీస్ అర్బన్ జిల్లా పరిధిలో మొట్ట మొదటిసారిగా ట్రాఫిక్ విభాంగంలో మహిళా వైట్ కోట్ పోలీస్ ను ఎస్పీ బి.రాజకుమారి ఏర్పాటు చేశారు. సోమవారం ట్రాఫిక్ డీఎస్పీ వై.వి.రమణకుమార్ సమక్షంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ దివ్యను వైట్ కోట్ కానిస్టేబల్ గా నియమించారు. దివ్య చూపిన చొరవను ఎస్పీ అభినందించారు. పురుషులతో సమానంగా విధులు నిర్వహించగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీఎస్పీ వై.వి. రమణ కుమార్, కమ్యునికేషన్ ఇనస్పెక్టర్ కోటిబాబు లను అభినందించారు.



వైట్‌కోట్ మహిళా కానిస్టేబుల్ బైక్‌కు జెండా ఊపుతున్న ఎస్పీ రాజకుమారి

ముస్లింలలో మనోధైర్యాన్ని నింపండి



విలేకరులతో మాట్లాడుతున్న ముప్పాళ్ళ సుబ్బారావు

దేవీచౌక్: మతసామరస్యానికి మారుపేరైన రాజమహేంద్రిలో మౌజాన్ మహమ్మద్ ఫారూఖ్‌ను కొందరు కిరాతకులు దారుణంగా హత్య చేయడం, మత గ్రంథాలను కాల్చివేయడం సిగ్గుచేటని శాంతి మానవతాసమితి అధ్యక్షుడు ముప్పాళ్ళ సుబ్బారావు అన్నారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశ సమగ్రతకు,అభివృద్ధికి హత్యాకాండ చెంప పెట్టువంటిదని, ప్రాంత, కుల, మత, భాషావిభేదాలకు అతీతంగా మేధావులు గళాలను విప్పాలని కోరారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం దోషులను కఠినంగా శిక్షించాలని, మృతుని కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందచేయాలని, ఇతర రాష్ట్రాలనుంచి వచ్చిన ముస్లింలకు ,వారి పవిత్రప్రదేశాలకు రక్షణ కలగ చేయాలని, ముస్లింలలో మనోధైర్యాన్ని నింపడానికి చర్యలు తీసుకోవాలని, రెండు నెలలకు ఒకసారయినా, రెవెన్యూ, పోలీస్ అధికారులతో ముస్లింలకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో సంస్థ కార్యదర్శి మహమ్మద్ ఖాదర్‌ఖాన్, ఉపాధ్యక్షుడు ఎస్.బి.చౌదరి, విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పసల భీమన్న, ప్రజ్ఞారాజహంస చింతలపాటి శర్మ, ముస్తాఫా షరీఫ్, మహ్మద్ అన్సర్ తదితరులు పాల్గొన్నారు.

కోరేగావ్ సమర నమూనాస్థూపం ఆవిష్కరణ

దానవాయిపేట: రెండు శతాబ్దాల క్రితం భీమా కోరేగావ్ యుద్ధంలో అమరత్వం పొందిన 22 మంది మహర్ సైనికులకు అంజలి ఘటిస్తూ సోమవారం స్థానిక గోకవరం బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద భీమా కోరేగావ్ శౌర్య దివస్ సంస్మరణ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికికి మూల్ నివాసీ సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి నయనాల కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భీమా కోరేగావ్ నమూనా స్థూపాన్ని ఆవిష్కరించారు.

పేదలకు వస్త్రాల పంపిణీ

దానవాయి పేట: నూతన సంవత్సరం సందర్భంగా ప్రముఖ సమాజసేవకుడు పడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రాంతాలలో పేదలకు, వృద్ధులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు.పడాల సిటీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, కాపు కార్పొరేషన్ డైరక్టర్ యర్రా వేణు, సీసీసీ ఎండి పంతం కొండలరావు, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు తదితరులను కలసి శుభాకాంక్షలు తెలిపారు. పడాల వెంకటేష్, సాయి, తాతాజీ, పార్వతి, హర్షిత, సత్తిబాబు, శ్రీను, రమేష్, చంద్ర శేఖర్, రంగ, నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

షిర్డీ సాయి క్యాలెండర్ ఆవిష్కరణ



శ్రీ షిర్డీసాయి, డాఫ్నీ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న యాజమాన్యం, సిబ్బంది

కడియం: స్థానిక శ్రీ షిర్డీ సాయి విద్యానికేతన్, డాఫ్నీ ఏషియాటిక్ స్కూల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్కూల్ వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించి, విడుదల చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ తంబాబత్తుల పాలేశ్వరరావు, చైర్మన్ టి. శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కళ

సకల కళా రంగానికి అదృష్ట దీపక్..

- రచనత్వం పరిమళించే..
- మంచి మనసు ఆయనది..
- బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు

"ఎర్రజెండాయే నా ఎజెండా..." అంటూ అసమసమాజం మీద అక్షర యుద్ధం ప్రకటించిన రాజీలేని కలంయోధుడు అదృష్టదీపక్. విద్యార్థి సమాఖ్య, యువజన సమాఖ్య, అభ్యుదయ రచయితల సంఘం, ప్రజానాట్య మండలి సంస్థలలో క్రియాశీలంగా ఎన్నో బాధ్యతలు నిర్వహించారు. భాషా వేత్తగా, నిబద్ధ కవిగా, కథకుడిగా, బుర్రకథా రచయితగా, వ్యాసకర్తగా, కాలమిస్టుగా, విమర్శకుడిగా, ఉపన్యాసకుడిగా, నటుడిగా, గాయకుడిగా, సినీగేయ రచయితగా అన్ని రంగాల్లో బలమైన ముద్రవేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి అదృష్టదీపక్. – రామచంద్రపురం



అదృష్టదీపక్

కమ్యూనిస్టు కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన అదృష్టదీపక్ ఏడేళ్ల వయస్సులో గాయకుడిగా, తొమ్మిదేళ్ల వయస్సులో నటుడిగా, పన్నెండేళ్ల వయస్సులో రచయితగా కళా జీవితాన్ని ప్రారంభించారు. అనేక పత్రికలు, సంస్థలు నిర్వహించిన పోటీల్లో ఉత్తమ కవిగా, కథారచయితగా బహుమతులు పొందారు. నాటకపరిషత్‌లలో ఉత్తమ నటుడిగా అవార్డులు అందుకున్నారు. ఎన్నో ప్రసిద్ధ సంకలనాల్లో దీపక్ రచనలు చోటు చేసుకున్నాయి. బెర్టోల్డ్ బ్రెఖ్ట్, పాబ్లోట్లో నెరుడాల కవితలను తెలుగులోనికి అనువదించారు. దీపక్ రాసిన కొన్ని కవితలను ప్రముఖ కవి నిర్మలానంద వాత్స్యాయన్ హిందీలోకి అనువదించారు.



దీపక్ ఇరవై ఎనిమిదేళ్ల పాటు కళాశాలలో చరిత్ర అధ్యాపనం చేసి రిటైరయ్యారు. విద్యార్థి దశలోనే జోకర్ మాసపత్రికలో కాలింగ్‌బెల్ శీర్షిక నిర్వహించారు. తరువాత కాలంలో ఉదయం దినపత్రికలో పద సంపద, చినుకు మాసపత్రికలో దీపకరాగం శీర్షికల ద్వారా పాఠకులకు బాగా దగ్గరయ్యారు. ప్రస్తుతం 'సాక్షి' దినపత్రిక ఆదివారం ఫన్‌డేలో ప్రారంభ సంచిక నుంచి పద శోధన శీర్షికను నిర్వహిస్తున్నారు. అనేక ప్రతిష్ఠాత్మక సాహితీ పురస్కారాల ఎంపికలో న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. 25 ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో అనేక ప్రముఖ నాటక పరిషత్‌లలో న్యాయ నిర్ణేతగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 1980లో మాదాల రంగారావు ద్వారా 'యువతరం కదిలింది' చిత్రంలో ఆశయాల పందిరిలో గీతరచనతో సినిమా రంగంలో ప్రవేశించి నలభైకిపైగా ప్రగతి శీలమైన పాటలు రాశారు. కొంత కాలం క్రితం 'సాక్షి' దినపత్రిక, నలుగురు ప్రముఖులతో నియమించిన కమిటీ అప్పటి వరకు వెలువడిన 34వేల తెలుగు సినిమా పాటల్లో వంద ఉత్తమ గీతాలను ఎంపిక చేసింది. నేటి భారతం సినిమాలో అదృష్ట దీపక్ రాసిన "మానవత్వం పరిమళించే మంచి మనసుకు స్వాగతం" అనే పాట ఆ వంద గీతాల్లో ఒకటిగా ఎంపికై ంది. ఇటీవల గుంటూరు మహిళా కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా పనిచేస్తున్న జి.స్వర్ణలత రూపొందించిన "అదృష్టదీపక్ సాహిత్యం– అనుశీలన" అనే సిద్ధాంత గ్రంథానికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు.


ప్రముఖ రచయితలు చందు సుబ్బారావు, గజ్జెల మల్లారెడ్డి, రాంభట్ల కృష్ణమూర్తిలతో దీపక్

దేశంలో దొంగలు పడ్డారు చిత్రంలో నటుడిగా దీపక్


చందమామ పత్రిక ఆకర్షించింది

1950 జనవరి 18న అదృష్ట దీపక్ పుట్టారు. కాశీమజిలీ కథలు రెండో భాగంలో అదృష్టదీప చక్రవర్తి కథ ఉంది. వైవిధ్యంగా ఉంటుందని ఆయన మేనమామ అదృష్టదీపక్ పేరు పెట్టారు. 5వతరగతి చదివేటప్పుడు మంచి మార్కులు వస్తున్నందుకు దీపక్‌కు వేంకట పార్వతీశ్వర కవులు రచించిన పిల్లల బొమ్మలభారతం పుస్తకం బహుమతిగా ఇచ్చారు. ఆరోజుల్లోనే చందమామ పత్రిక ఆయనను బాగా ఆకర్షించి పఠనాసక్తి పెరగడానికి దోహదపడింది. ఆయన మేనమామకు నాజర్‌లాంటి ప్రజాకళాకారులతో మంచి సంబంధాలు ఉండేవి. వాళ్లందరితోనూ సన్నిహితంగా తిరిగే అవకాశం చిన్నతనంలోనే ఆయనకు కలిగింది. వ్యవసాయదారుడైన తండ్రి ఆలపించే రామదాసు కీర్తనలు జానపదగీతాలు, అమ్మ వీధిలో అరుగుమీద ఇరుగుపొరుగు స్త్రీలను కూర్చోబెట్టుకుని స్త్రీల పాటలు, గేయకథలు పాడి వినిపిస్తుండేది. బాల్యంలోని ఈ నేపథ్యమే దీపక్‌ను కవిగా, కళాకారుడిగా తయారు చేసింది.



దీపక్ రచనలు


దీపక్ అందుకున్న అవార్డులు, జ్ఞాపికలు

అదృష్టదీపక్ రచనలు

- కోకిలమ్మపదాలు(1972–2014)పదశతకం, అగ్ని(1974)కవిత్వం, ప్రాణం(1978)కవిత్వం, సమరశంఖం(1981)బుర్రకథ, అడవి(2008) కవిత్వం, దీపకరాగం(2008)వ్యాసాలు, ఆశయాల పందిరిలో(2010)సినిమాపాటలు, శ్రీశ్రీ ఒక తీరని దాహం(2010) మహాకవి సంస్మరణ, అదృష్టదీపక్ కథలు(2016).

అవార్డులు.. రివార్డులు..

- 1984లో నేటి భారతం చిత్రంలో మానవత్వం పరిమళించే మంచి మనసుకు స్వాగతం గీతానికి ఉత్తమ గేయరచయితగా మద్రాసులో డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ చేతుల మీదుగా కళాసాగర్ అవార్డు.
- 2003లో నారాచంద్రబాబు చేతుల మీదుగా రాష్ట ప్రభుత్వ ఉత్తమ అధ్యాపక అవార్డు
- 2003లో విశాలాంధ్ర స్వర్ణోత్సవ వేడుకల్లో కవి సత్కారం
- 2004లో మోడరన్ ఫౌండేషన్ కళానిధి అవార్డు, సాహితీ పురస్కారం
- 2004లో సినీనటుడు తనికెళ్ల భరణి సారథ్యంలో రావులపాలెంలో పౌర సన్మానం, ఉగాది పురస్కారం.
- 2006లో తూర్పుగోదావరి జిల్లా అధికార భాషా సమీక్షా సంఘ సభ్యుడిగా నియామకం.
- 2008లో రాష్ట్ర ప్రభుత్వం రాజమండ్రిలో నిర్వహించిన నంది నాటకోత్సవాల్లో అభినందన సత్కారం.
- 2009లో అరసం విశాఖ శాఖ ఆధ్వర్యంలో పురిపండా సాహితీ పురస్కారం
- 2010 విజయవాడలో జరిగిన మహా కవి శ్రీశ్రీ శతజయంతి ఉత్సవాలలో శ్రీశ్రీ సాహితీ పురస్కారం
- 2010 హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వారిచే సృజనాత్మక సాహిత్యంలో కీర్తి పురస్కారం.
- 2010 విశాఖపట్నం కళాభారతి ఆడిటోరియంలో జాలాది సాహితీ పురస్కారం
- 2012 కొత్తపేటలో నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ జార్జి విక్టర్ ద్వారా శ్రీనాథ రత్న శిల్పి ఉడయార్ కళాపురస్కారం.
- 2013 కాకినాడ సూర్యకళామందిరంలో రాష్ట్ర మంత్రి తోట నరసింహం ద్వారా తెలుగు నాటకరంగ దినోత్సవ పురస్కారం
- 2017 నంది నాటకోత్సవాలలో న్యాయ నిర్ణేతగా రాష్ట్ర ప్రభుత్వం వారి నంది పురస్కారం

ఇవే కాకుండా యాభైకి పైగా వివిధ నాటక కళాపరిషత్‌లలో, సాహితీ సభల్లో, విద్యాలయాల్లో, ఎన్నోఅవార్డులు, రివార్డులు అందుకున్నారు.

ఆయన షణ్ముఖుడు..

అదృష్టదీపక్ కవిత్వాన్ని సగం నెత్తురుతో, సగం కన్నీళ్లతో రాస్తాడు. విమర్శ మాత్రం గండ్ర గొడ్డలితో రాస్తాడని నా అనుమానం. అతనెప్పుడూ వీరబాహుడిలా భుజాన కుండొకటి పెట్టుకుని తిరుగుతూ ఉంటాడు. ఎవరన్నా అభిప్రాయం అడిగితే నిర్మొహమాటంగా ఆ కుండను ముఖాన భళ్లున కొడతాడు.. నిజం చెప్పటం అతని వ్యసనం.. కవిగా, కథకుడిగా, విమర్శకుడిగా, వక్తగా, అధ్యాపకుడిగా, నాటక న్యాయ నిర్ణేతగా అతను'షణ్ముఖుడు'.

– తనికెళ్ల భరణి, సినీనటుడు, రచయిత

వ్యంగ్యానిది మొదటి పద్దు..

సుప్రసిద్ధ అభ్యుదయ కవి, సినిమా పాటల రచయితైన అదృష్ట దీపక్ నటుడు, గాయకుడు, సంభాషణ చతురుడు కావడంతో ఒకసారి పరిచయం అయితే మరచిపోవడం సాధ్యం కాదు. దీపక్ రచనల్లో వ్యంగ్యానిది మొదటి పద్దు. రాజకీయ స్పర్శ రెండో హద్దు. మామూలుగానే దీపక్ వ్యంగ్యంలో, వెటకారంలో పండితుడు. ఇక కవిగా చెప్పనక్కరలేదు. కలం పట్టుకుంటే చెలరేగిపోతాడు. అటువంటి సకల కళాపోషకుడు మన జిల్లాలో ఉండడం నిజంగా 'అదృష్టమే'

– ప్రొఫెసర్ చందు సుబ్బారావు

నూతనోత్సాహంతో...

దివ్యాంగ చిన్నారుల మధ్య కలెక్టర్ మిశ్రా కొత్త సంవత్సర వేడుకలు



చిన్నారులతో నూతన సంవత్సర కేకును కట్ చేయిస్తున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా



:వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కన్నబాబును గజమాలతో సత్కరిస్తున్న నేతలు

కాకినాడ రూరల్:

ప్రత్యేక అవసరాల పిల్లలు, ఆనంద విహార్‌లోని అనాథ పిల్లల సమక్షంలో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తన క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి పిల్లలకు తినిపించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వాకలపూడి ఉమా మనోవికాస కేంద్రంలోని పిల్లల మధ్య న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. దివ్యాంగుల సేవలో తరిస్తున్న మనోవికాస కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్పీ రెడ్డిని, వారి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఇదే విధంగా సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆనంద నిలయం అనాథ పిల్లల మధ్య కలెక్టర్ కార్తికేయమిశ్రా కేక్ కట్ చేసి పిల్లలకు అందజేశారు. ఇదే విధంగా జిల్లా అధికారులు కలెక్టర్ కార్తికేయమిశ్రాను, పోలీసు సిబ్బంది ఎస్పీ విశాల్‌గున్ని, డివిజ నల్ పరిధిలోని రెవెన్యూ అధికారులు ఆర్డీ వో ఎల్ రఘుబాబులను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రాను కలసి అభినందనలు తెలిపినవారిలో ఎస్పీ విశాల్ గున్ని, జేసీ మల్లికార్జున, జేసీ–2 జె.రాధాకృష్ణమూర్తి, ట్రైనీ కలెక్టర్ ఆనంద్, అటవీశాఖాధికారిణి నందినీ సలారియా, డీఆర్వో యాసిహెచ్ నాగేశ్వరరావు, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ ఏడీలు ఎం.జ్యోతి, డేవిడ్ రాజు, వ్యవసాయశాఖ జేడీ ప్రసాద్, డీఈవో అబ్రహం, సివిల్ సప్‌లైస్ డీఎం ఎ.కృష్ణారావు, డీఎఫ్ఓ ప్రసూన, ఆత్మపీడీ పద్మజ, సమాచారా ఉపసంచాలకులు ఎం.ఫ్రాన్సిస్, కె.రామమోహనరావు, కార్పొరేషన్ కమిషనర్ కె.శివపార్వతి ఉన్నారు.





నూతన సంవత్సరం సందర్భంగా ఎస్పీ విశాల్ గున్ని ఉప ముఖ్యమంత్రి చినరాజప్పకు, జాయింట్ కలెక్టర్ మలికార్జున్ కలెక్టర్ కార్తికేయ మిశ్రాకు శుభాకాంక్షలు చెబుతున్న దృశ్యం



రాజమహేంద్రవరం మేయర్ రజనీ శేషసాయికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న అధికారులు



ఎస్పీవిశాల్ గున్నికి నూతన సంవత్స శుభాకాంక్షలు తెలుపుతున్న ఏఎస్పీ దామోదర్, పోలీస్ అధికారులు

ప్రగతి పథంలో జేఎన్‌టీయూకే

వర్సిటీ ఉపకులపతి వీఎస్ఎస్‌కుమార్

బాలాజీచెరువు(కాకినాడసిటీ): జేఎన్‌టీయూకే ప్రగతి పథంలో పయనిస్తుందని వర్సిటీ వీసీ వీఎస్ఎస్‌కుమార్ పేర్కొన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతేడాది వర్సిటీలో నిర్మించిన స్టూడెంట్ ఎమినిటీ భవనం ప్రారంభించి బ్యాకింగ్, పోస్టాఫీసు, క్యాంటిన్,తదితర సౌకర్యాలన్నీ ఒకే భవనంలో ఉండేలా రూపొందించామన్నారు. అలాగే డిజైన్ ఇన్నోవేషన్ రీసెర్చ్ సెంటర్ ప్రారంభించి నూతన ఆవిష్కరణలకు నాంది పలికామన్నారు. బీటెక్ కోర్సులకు ఎన్‌బీఐ బృందం గుర్తింపు కల్పించిందని, అలాగే అమెరికాలో స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ సదస్సుకు ఇన్నోవేషన్ ఫెలోస్ సదస్సుకు జేఎన్‌టీయూకే నుంచి ఎనిమిది మంది హాజరయ్యారని తెలిపారు. జేఎన్‌టీయూకే డైరెక్టర్ ఆఫ్ ప్లానింగ్ ఆధ్వర్యంలో అనుబంధ కళాశాలల నిర్వహణను పటిష్టపరిచేలా డీఏపీ ప్రత్యేక వెబ్ పోర్టల్ ప్రారంభించారన్నారు. అనంతరం వర్సిటీ డైరెక్టర్ ఆఫ్ ప్లానింగ్ అధికారి సీహెచ్ సత్యనారాయణ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ సుబ్బారావు, రెక్టార్ పూర్ణానందం, ఆర్‌అండ్‌డీ డైరెక్టర్ సీహెచ్ సాయిబాబు, చీఫ్ ఇంజినీర్ రవీంద్ర, కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్‌రాజు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



జేఎన్‌టీయూకే డైరీలను ఆవిష్కరిస్తున్న వీసీ వీఎస్ఎస్‌కుమార్, చిత్రంలో డీఏపీ సత్యనారాయణ

గుర్తు తెలియని వ్యక్తి మృతి



రాజమహేంద్రవరం రూరల్: లారీ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని బొమ్మూరు పోలీస్ స్టేషన్ ఎస్సై కిషోర్‌కుమార్ సోమవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ఆదివారం సుమారు 42 ఏళ్ల వ్యక్తి దివాన్‌చెరువు గ్రామంలో రోడ్డు దాటుతుండగా లాలాచెరువు నుంచి రాజానగరం వైపు వెళుతున్న లారీ ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన వ్యక్తి రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఆ వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు సెల్: 94407 96533, 94407 96588ను సంప్రదించాలని ఎస్సై కిషోర్‌కుమార్ తెలిపారు.

బ్యాంకుల పల్లెకరింపు

- ఐదు వేలు జనాభా ఉన్న గ్రామంలో బ్యాంకు
- స్పష్టం చేస్తున్న రిజర్వ్ బ్యాంకు నిబంధనలు
- 2014లో 99 గ్రామాలను ఎంపిక చేసిన ఆర్‌బీఐ
- ఏ బ్యాంకు ఎన్ని బ్రాంచ్‌లు పెట్టాలో నిర్దేశం
- ఇప్పటి వరకు ఎనిమిది బ్యాంకులు ఏర్పాటు
- జిల్లాలో మొత్తం బ్యాంకు బ్రాంచ్‌లు 796

సాక్షి, రాజమహేంద్రవరం: ఆర్థిక కార్యకలాపాల కోసం గ్రామీణ జనాభా ఇప్పటికీ సమీప పట్టణాల్లో ఉండే బ్యాంకులకు వెళ్లాల్సి వస్తోంది. ఐదు వేల జనాభా దాటిన గ్రామంలో బ్యాంకు ఏర్పాటు చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఈ మేరకు జిల్లాలో 99 గ్రామాల్లో బ్యాంకులు ఏర్పాటు చేయాలని 2014లో ఆర్‌బీఐ దిశానిర్దేశం చేసింది. 99 బ్యాంకు బ్రాంచ్‌ల్లో ఏయే బ్యాంకు ఎన్ని బ్రాంచ్‌లు ఏర్పాటు చేయాలో స్పష్టత నిచ్చింది. జిల్లాలో ఆంధ్రా బ్యాంకు 46 శాఖలు, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) 30 బ్రాంచ్‌లు, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు మిగిలిన 23 శాఖలు ఏర్పాటు చేసేలా నిర్ణయించారు. ఆర్‌బీఐ ఆదేశాల మేరకు జిల్లాలోని ఐదు వేలు దాటిన గ్రామాల్లో తమ బ్రాంచ్‌లను ఏర్పాటు చేసే ప్రక్రియను ప్రారంభించిన బ్యాంకులు ఇప్పటి వరకు 8 గ్రామాల్లో నూతన బ్రాంచులు ఏర్పాటు చేశాయి. మిగిలిన 91 శాఖలను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నాయి.

లాభ, నష్టాల లెక్కింపులో బ్యాంకులు...

ప్రజల వద్ద డిపాజిట్ల సేకరణ, వారికి ఇచ్చే వడ్డీకి మరో రెండు మూడు శాతం ఎక్కువగా తిరిగి అవసరమైన ప్రజలకు రుణాలు ఇవ్వడమే బ్యాంకులు చేసే ప్రధాన విధి. వ్యాపార దృష్టితో ఆలోచించే బ్యాంకులు గ్రామాల్లో తమ బ్రాంచ్‌లను ఏర్పాటు చేయాలంటే పలుమార్లు ఆలోచిస్తున్నాయి. ఒక బ్రాంచ్ ఏర్పాటు చేయాలంటే భవనం అద్దె, ఫర్నీచర్, లాకర్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అయ్యే ఖర్చు మొత్తం దాదాపు రూ.25 లక్షలు ఉంటోంది. పైగా బ్యాంకులో సిబ్బంది నియామకం సమస్యగా మారింది. ప్రస్తుతం బ్యాంకుల్లో సిబ్బంది కొరత ఎక్కువగా ఉందని బ్యాంకు వర్గాలు చెబుతున్నాయి. పట్టణాలల్లో శాఖలు ఏర్పాటు చేయడం వల్ల వ్యాపారం లాభసాటిగా ఉంటుండడంతో బ్యాంకులు పట్టణాలు, నగరాల వైపునకే మొగ్గుచూపుతున్నాయి.

ప్రస్తుతం జిల్లాలో అన్ని బ్యాంకులకు సంబంధించి మొత్తం 796 శాఖలున్నాయి. కాకినాడ, రాజమహేంద్రవరం నగరాలు, అమలాపురం, పెద్దాపురం వంటి అర్బన్ ప్రాంతాల్లో 486 శాఖలుండగా, సెమీ అర్బన్, మేజర్ పంచాయతీలు, పది, పదేహేను వేలు జనాభా ఉన్న గ్రామాల్లో 310 శాఖలున్నాయి. జిల్లాలో ఐదువేలు అంతకన్నా ఎక్కువ జనాభా ఉన్న గ్రామాలు 239 ఉన్నాయి. ఇందులో 99 గ్రామాల్లో బ్యాంకులు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు ఎనిమిది గ్రామాల్లో ఏర్పాటు చేశారు.

బ్యాంకుతో గ్రామం సమ్మిళితాభివృద్ధి...

బ్యాంకు ఏర్పాటు చేయడం వల్ల ఆ గ్రామంలో అన్ని వర్గాలు ఆర్థిక అభివృద్ధి దిశగా పయనిస్తాయి. నగదు పొదపు, రక్షణ, ఆదాయం కోసం డిపాజిట్లు చేస్తారు. ఆ మొత్తంతో ఆ గ్రామంలో అవసరమైన వారికి బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయి. పట్టణాల్లో బ్యాంకు రుణాలు మంజూరు అనేక కారణాల వల్ల కష్టతరమవుతోంది. అయితే గ్రామాల్లో ఉండే సామాజిక ప్రభావం, గ్యారెంటీ ఇచ్చే వారి వల్ల దరఖాస్తుదారులకు రుణాలు సులభంగా మంజూరవుతాయి. వాటిని సరైన లక్ష్యం కోసం ఉపయోగించేలా సమాజం ప్రభావితం చేస్తుంది. ఫలితంగా వ్యాపారం, వ్యవసాయం, కుటీర పరిశ్రమలు, ఇంటి నిర్మాణం తదితర రంగాలు వృద్ధి చెందుతాయి. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

జిల్లాలో ప్రతి మూడు నెలలకు ఒక బ్యాంకు తన బ్రాంచ్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ ఏడాది మార్చి చివరికి జిల్లాలో 783 బ్యాంకులుండగా ఎనిమిది నెలల్లో 13 బ్రాంచులు నూతనంగా ఏర్పాటయ్యాయి. ప్రతి మూడు నెలలకో బ్యాంకు జిల్లాలో ఏర్పాటవుతుండగా అవి పట్టణాల్లోనే కావడం గమనార్హం. గ్రామాల సమ్మిళితాభివృద్ధి కోసం బ్యాంకు యాజమాన్యాలు గ్రామాల్లో తమ శాఖలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

బ్యాంకుల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నాం



జిల్లాలో ఐదు వేలు జనాభా దాటిన గ్రామాలు 99 ఉన్నాయని ఆర్బీఐ 2014లో గుర్తించింది. అక్కడ బ్యాంకులు ఏర్పాటు చేయాలని చెప్పింది. ఏ బ్యాంకు ఎన్ని బ్రాంచ్‌లు ఏర్పాటు చేయాలో నిర్ణయించింది. ఇప్పటి వరకు 8 గ్రామాల్లో బ్యాంకులు ఏర్పాటయ్యాయి. మిగతా గ్రామాల్లో శాఖల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నాం.

– బి.వి.సుబ్రమణ్యం,
జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్



కడదాకా నీవెంటే..





ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డ ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు



'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

నాలుగేళ్ల టీడీపీ పాలన
రోజులు గడుస్తున్నా దరి
దోపిడీ రాజ్యంలో నలిగి
అరాచక ప్రభుత్వం ఇంకె

నేనున్నానంటూ జననేత
బడుగు బలహీన వర్గాల్లో
నవరత్నాలతో వెల్లివిరిసి
రాజన్న రాజ్యం మళ్లీ తె

పేదల జీవితాల్లో వెలుగు
రైతు కష్టానికి ప్రతిఫలం
ప్రతి ఇంటా ఆనంద కాం
ఇదే జనహితుడి సంకల్ప

• మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు


• సంకల్ప సారథ



ముదివేడు వద్ద పాదయాత్రలో
ఎమ్మెల్యేలు నారాయణస్వామి



ప్రజా సంకల్ప యాత్ర



...అంతా అస్తవ్యస్తం
...చేరని సంక్షేమం
...పోతున్న జనం
...న్నాళ్లంటున్న ప్రజానీకం

...అడుగేసిన తరుణం
...ల్లో గుండె నిండా ధైర్యం
...న ఆనందం
...స్తారనే నమ్మకం

...లు నింపాలనే ఆశయం
...దక్కాలనే ధ్యేయం
...ంతులు నింపాలనే లక్ష్యం
...ం.

...ులు



...లో ఎంపీ విజయసాయిరెడ్డి,
...ం, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..



అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కొంగొత్త ఆలోచనలతో..

విజయదుర్గా పీఠాధిపతి గాడ్





పీఠంలో ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తున్న పీఠాధిపతి గాడ్, పీఠంలో సామూహిక కుంకుమ పూజలు చేస్తున్న భక్తులు

రాయవరం (మండపేట): నూతన సంవత్సరంలో కొంగొత్త ఆలోచనలతో జీవితాన్ని ప్రారంభించాలని మండలంలోని వెదురుపాక విజయదుర్గా పీఠాధిపతి వాడ్రేవు వెంకట సుబ్రహ్మణ్యం (గాడ్) భక్తులకు సూచించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం పీఠానికి వచ్చిన భక్తులనుద్దేశించి ఆయన ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు.

భక్తులతో కిటకిటలాడిన పీఠం..

కొత్త సంవత్సరంలో తమకు మంచి జరగాలని కోరుకునే భక్తులతో విజయదుర్గా పీఠం కిటకిటలాడింది. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పీఠంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. పీఠంలో అర్చకులు అమ్మవారిని నయనానందకరంగా అలంకరించి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి దర్శనంతోపాటు పీఠాధిపతి గాడ్ ఆశీర్వచనాలు తీసుకున్నారు. పీఠానికి వచ్చిన భక్తులకు పీఠం పీఠార్వో వాడ్రేవు వేణుగోపాల్(బాబి) పీఠం క్యాలెండర్లు అందజేశారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ రీజనల్ అసోసియేట్ కో ఆర్డినేటర్ కందర్ప హనుమాన్ తదితరులు అమ్మవారిని సందర్శించుకున్న వారిలో ఉన్నారు.

ఘనంగా గాయత్రీ హోమం

జగన్ పాదయాత్ర విజయవంతం కావాలంటూ హనుమయ్యకు ఆకు పూజలు



గాయత్రీ హోమంలో పాల్గొన్న పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, షర్మిలారెడ్డి, కార్పొరేటర్లు

రాజమహేంద్రవరం కల్చరల్: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రతిపక్షనేత వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ పార్టీ కేంద్రపాలక మండలి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి సోమవారం ప్రకాశ్ నగర్‌లోని తన నివాస గృహంలో గాయత్రీ హోమం, ఆంజనేయస్వామికి ఆకు పూజలను ఘనంగా నిర్వహించారు. నూతన ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ఈ పూజలను నిర్వహిస్తున్నామని, జగన్ పాదయాత్రతో సమాజంలోని అన్ని వర్గాలలో నూతన చైతన్యం వెల్లి విరుస్తోందని, గాయత్రీ మాత, ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ఈ పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతున్నామని జక్కంపూడి విజయలక్ష్మి పేర్కొన్నారు. సమాజంలో సామరస్యం వెల్లివిరియాలని, ప్రకృతి వైపరీత్యాలకు తావులేకుండా, ప్రజలు పాడి,పంటలతో సుఖంగా జీవించాలని కోరుతూ ఈ పూజలను నిర్వహిస్తున్నామన్నారు. గాయత్రీ ప్రజ్ఞాపీఠాధిపతి ద్రాక్షారపు రాధాకృష్ణమూర్తి, ఉషారాణి దంపతుల ఆచార్యకత్వంలో గాయత్రీహోమం, దువ్వూరి గోపి ఆచార్యకత్వంలో ఆకు పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, ఫ్లోర్ లీడర్ షర్మిలా రెడ్డి, కార్పొరేటర్లు బొంత శ్రీహరి, బాపన సుధారాణి, మజ్జి నూకరత్నం, రాష్ట్ర కార్యదర్శి మిండి నాగేంద్ర,నగర బీసీ సెల్ కన్వీనర్ మజ్జి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌బీ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప

కాకినాడ: రహదారులు, భవనాలశాఖ ఉద్యోగుల క్యాలెండర్‌ను హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప సోమవారం ఆవిష్కరించారు. సోమవారం ఆయన నివాసంలో అమరావతి జేఏసీ జిల్లా చైర్మన్ పితాని త్రినాధరావు ఆధ్వర్యంలో ఉద్యోగులు క్యాలెండర్‌ను ఆవిష్కరింపచేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు జి.రామ్మోహనరావు, సాంకేతిక ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు కె.వి.ఆర్.రాజు, కార్యదర్శి ఎస్‌వీవీ సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు టి.దొరబాబు, నాయకులు వెంకటేశ్వరరావు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్

డీఐజీ సూర్యనారాయణ

కాకినాడ లీగల్: రిజిస్ట్రేషన్‌లను త్వరలో ఆన్‌లైన్‌లోకి తీసుకువస్తున్నారని, దీని ద్వారా ప్రజలు మెరుగైన సేవలు పొందుతారని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ డీఐజీ బి.సూర్యనారాయణ తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో ఉన్న ఈసీలు, నకళ్లు త్వరలో ఉచితంగా పొందే వెసులుబాటును కల్పిస్తున్నట్టు చెప్పారు. క్రయవిక్రయదారులకు మరిన్ని సదుపాయాలు కల్పించి శాఖకు మరింత ఆదాయం వచ్చేలా కృషి చేస్తామన్నారు. ముందుగా డీఐజీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా రిజిస్ట్రార్ షేక్‌షఫీఉద్దీన్, కాకినాడ సబ్‌రిజిస్ట్రార్ ఎం.రాజాబాబు, ఆర్‌వీ రామారావు, సబ్‌రిజిస్ట్రార్లు, సిబ్బంది కేక్ కట్ చేసి డీఐజీకి తినిపించారు.

అర్జీలు ఘనం మంజూరు హీనం

● పింఛన్‌దారులకు నిరాశ ● జిల్లాకు 38 వేలు మాత్రమే కేటాయింపు
● మంజూరులోనూ 'పచ్చ'పాతం

ఆలమూరు (కొత్తపేట): పింఛన్‌దారులకు ఐదవ విడత జన్మభూమి–మాఊరు కార్యక్రమంలోను మళ్లీ నిరాశే ఎదురు కానుంది. ఈఏడాది జనవరిలో నిర్వహించిన జన్మభూమి–మాఊరులో అరకొరగా పింఛన్లను పంపిణీ చేసిన ప్రభుత్వం వచ్చే జన్మభూమి–మాఊరులో కూడా రాష్ట్ర ప్రభుత్వం పింఛన్‌దారులకు మొండి చెయ్యి చూపించనుంది. పూర్తిస్థాయిలో పింఛన్లు మంజూరు కాలేదని నిర్ధారించుకున్న టీడీపీ నేతలు జన్మభూమి–మా ఊరులో కాకుండా దొడ్డిదారిన అనుకూలురైన వారికి పింఛన్లను పంపిణీ చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పటి వరకూ 4.53 లక్షల మందికి వృద్ధాప్య, వితంతు, వికలాంగ, కల్లుగీత, చేనేత కార్మికులకు సుమారు రూ.53.94 కోట్లు పంపిణీ చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా పింఛన్ల కోసం ఆన్‌లైన్‌లో సుమారు లక్షకు పైగా దరఖాస్తులుంటే ప్రభుత్వం నియోజకవర్గానికి రెండు వేలు చొప్పున జిల్లాకు 38 వేలు పింఛన్లను కేటాయించడాన్ని అపార్టీ ప్రజా ప్రతినిధులే తప్పుపడుతున్నారు. ఈఏడాది జిల్లాలో మృతి చెందిన వారి స్థానాల్లో ఖాళీ అయిన పింఛన్ల స్థానే కొత్త వాటిని మంజూరు చేస్తున్నారు తప్ప అదనంగా మంజూరు చేయడం లేదనే వాస్తవం ప్రభుత్వ గణాంకాలను బట్టి తెలుస్తోంది.

మంజూరైన పింఛన్లలో సగం ఖాళీలే

ప్రభుత్వం మంజూరు చేస్తున్న 38 వేల పింఛన్లలో సగానికి పైగా పింఛన్‌దారులు మృతి చెందితే ఏర్పడిన ఖాళీలేనని స్పష్టమవుతుంది. మృతి చెందిన పింఛన్‌దారుడికి భార్య ఉంటే బదలాయించడం తప్ప మిగిలిన పింఛన్‌దారులు ఎవరైనా మృతి చెందినా ఖాళీలుగా పరిగణిస్తున్నారే కాని వాటిని నెలల తరబడి భర్తీ చేయడం లేదు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తే ఈ ప్రభుత్వంలో మాత్రం ఆ పరిస్థితి లేదు.

కమిటీల కనుసన్నల్లోనే..

జన్మభూమి–మాఊరు కమిటీ సభ్యులపై అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నప్పటికి పింఛన్ల మంజూరు, పంపిణీలో వారి ప్రమేయాన్నే కొనసాగుతోంది. పింఛన్లను కమిటీ సభ్యులు వారి బంధువులు, పార్టీ సానుభూతి పరులకు కేటాయిస్తున్నారు. గ్రామానికి 200 ఆన్‌లైన్ దరఖాస్తులుంటే దాదాపు నాలుగోవంతు మంజూరు చేస్తున్నారు.

60 ఏళ్ల వయోపరిమితి హుళక్కేనా?

ఐదవ విడత జన్మభూమి–మాఊరు కార్యక్రమం నుంచి 60 ఏళ్ల వయస్సు ఉన్న వారికి పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ప్రస్తుతం ఆమాటే మరిచింది. ఆధార్ కార్డులో 65 ఏళ్లు నిండిన వారికే ఆన్‌లైన్ ధరఖాస్తు నమోదుకు అవకాశం ఉంటుంది. నిరక్షరాస్యత, అవగాహన లేమి తదితర కారణాలతో వయస్సు 70 ఏళ్లు దాటినా కూడా ఆధార్ కార్డు ప్రకారం తక్కువ ఉంటే పింఛన్ దరఖాస్తు ఆన్‌లైన్‌లో నమోదు కావడం లేదు.

బస్సు యాత్రతో అధికారులకు కనువిప్పు

కొత్తపేట నియోజకవర్గంలోని అర్హులకు సంక్షేమ పథకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఇటీవల చేపట్టిన బస్సుయాత్రతో అధికారులకు కనువిప్పు కలిగింది. గ్రామాల్లో జన్మభూమి–మాఊరు కమిటీలు చేస్తున్న నిర్వాకం, అర్హులైన వారికి కూడా పింఛన్లు మంజూరు కాకపోవడం పట్ల జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా సైతం ఆశ్చర్యం వ్యక్తం చేయడం దిగువ స్థాయిలో టీడీపీ నేతలు అవలంబిస్తున్న ఏకపక్ష వైఖరికి తెలియజేస్తోంది.

నేటి నుంచి జన్మభూమి–మా ఊరు

కాకినాడ రూరల్: 5వ విడత జన్మభూమి–మా ఊరు కార్యక్రమం ఈ నెల 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రోజూ గ్రామ పంచాయతీ వార్డు స్థాయిలో నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా సోమవారం తెలిపారు. తన క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జన్మభూమి మండల స్థాయి టీమ్ ఆయా గ్రామపంచాయతీల్లోనూ, వార్డుల్లోను పర్యటించి వివిధ పథకాలలో అర్హులైన లబ్ధిదారులకు ఉపకరణాలు పంపిణీ చేస్తుందన్నారు. ఫిర్యాదులు, విజ్ఞాపనలు తీసుకుంటారని, గతంలో తీసుకున్న అర్జీలు, చర్యలు వివరిస్తారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు నిర్వహిస్తారన్నారు. సమాజ వికాసం, కుటుంబ వికాసం, లక్ష్యాల సాధన, కల్పించిన సౌకర్యాలు, ఆరోగ్య శిబిరాలు, పశువైద్య శిబిరాలు నిర్వహిస్తారన్నారు. రోజూ గ్రామ పంచాయతీ, వార్డు స్థాయిలో అంశాల వారీ ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల పోటీలు నిర్వహిస్తారన్నారు. అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఉంటాయన్నారు. 7వ తేదీన గ్రామస్థాయిలో 5 కె–రన్, 11న మండల స్థాయిలో అవార్డులు, మెగా గ్రౌండ్ మేళా, ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తారని తెలిపారు. ఈనెల 2వ తేదీన సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతులు, కాపు, బ్రాహ్మణ సంక్షేమ, మహిళాభివృద్ధి, బాలల సంక్షేమం, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు, మైనారిటీ సంక్షేమంపై సమావేశాలు నిర్వహిస్తారన్నారు. 3వ తేదీన ఆరోగ్యం, ఆనందం, 4న స్వచ్ఛంద్ర, ఓడీఎఫ్, ఓడీఎఫ్ ప్లస్‌పై కార్యాచరణ ప్రణాళిక, 5న విద్యా, వికాసంపై కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. 6న గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, 7న సహజ వనరులు, నీరు, నిధులు, నీటిపారుదల, గ్రీన్ కవర్ స్టాటస్, 8న వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి, 9న సుపరిపాలనలో సాంకేతిక వినియోగం, 10న విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్, పేదరికంపై గెలుపు, 11న ఆనందలహరి కార్యక్రమాలు నిర్వహిస్తారని కలెక్టర్ మిశ్రా వివరించారు.

ఫుట్‌బాల్ నర్సరీల ఏర్పాటుకు చర్యలు

బాలాజీచెరువు (కాకినాడసిటీ): జిల్లాలో కాకినాడ, రంపచోడవరం, చింతూరు, ఏటపాక ప్రాంతాలలో ఫుట్‌బాల్ నర్సరీల ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నట్టు డీఎస్‌డీఓ సయ్యద్‌హస్సేన్ సోమవారం తెలిపారు. ఫుట్‌బాల్ నర్సరీల్లో ప్రవేశాలకు ఈ నెల 5న కాకినాడ, రంపచోడవరం, 8వ తేదీన చింతూరు, ఏటపాక ప్రాంతాలలో ఎంపికలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఎంపికలో పాల్గొనడానికి 8 నుంచి 14 సంవత్సరాల లోపు వయసు ఉండాలని, జనన ధ్రువీకరణ పత్రం ఉండాలన్నారు. ఇతర వివరాలకు 79933294336 నంబరులో సంప్రదించవచ్చన్నారు.

జిల్లా ఫుట్‌బాల్ సీనియర్స్ టీం ఎంపిక

జిల్లా క్రీడామైదానంలో జిల్లా ఫుట్‌బాల్ సీనియర్ టీం ఎంపిక జరిగింది. ఈ టీంలు జిల్లాలో ఉన్న వివిధ ప్రాంతాలకు చెందిన 20 మందిని ఎంపికచేసి జనవరి 2 నుంచి 4వ తేదీ వరకూ కృష్ణాజిల్లా మైలవరంలో జరిగే అంతర జిల్లాల ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోటీలకు పంపిస్తారు. ఈ సందర్భంగా వీరిని జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి సుంకర నాగేంద్రకిషోర్, కార్యదర్శి గంగాధర్ అభినందించారు.

ఏకగ్రీవానికి విఘాతం

● కార్యదర్శిగా మంగాదేవి ఎన్నిక
● జిల్లా పోలీస్ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఎన్నికలు

కాకినాడ రూరల్: జిల్లా పోలీస్ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతాయని భావించిన అధికారులకు చుక్కెదురైంది. ఓ వ్యక్తి తానూ పోటీకి సిద్ధమంటూ నామినేషన్ వేయడంతో వివాదం చోటు చేసుకుంది. 10 మంది డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికవ్వగా సభ్యులందరూ ఎన్‌వీఎస్ దుర్గాదేవిని సొసైటీ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసేందుకు నిర్ణయించారు. దీంతో సోమవారం ఉదయం దుర్గాదేవి నామినేషన్ వేసి వెళ్లిపోయారు. తరువాత డైరెక్టర్లలో ఓ వ్యక్తి వచ్చి తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు నామినేషన్ వేశారు. అయితే నామినేషన్ తీసుకునే సొసైటీ అధికారి ఒకే నామినేషన్ వచ్చినట్లు తెలుపుతూ దుర్గాదేవి నామినేషన్ను తొలగించారు. విషయాన్ని తెలుసుకున్న పోలీసు అధికారులు నామినేషన్ తీసుకునే అధికారిపై గొడవకు దిగారు. నామినేషన్ ఏ పద్ధతి ప్రకారం తొలగించారో చెప్పాలంటూ అధికారిని నిలదీశారు. వివాదాన్ని తెలుసుకున్న జిల్లా కోపరేటివ్ సొసైటీ అధికారులు రిజర్వుపోలీస్ క్వార్టర్స్‌లో ఉన్న పోలీస్ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీకి వచ్చారు. అప్పటికే అక్కడ ఉన్న పోలీసు అధికారుల సంఘం నాయకులు, సెక్రటరీ పదవికి నామినేషన్ వేసిన దుర్గాదేవి.. జరిగిన విషయాన్ని కోఆపరేటివ్ అధికారులకు వివరించారు. అధికారులు పక్కన పెట్టేసిన నామినేషన్ పత్రాలను పరిశీలించారు. నామినేషన్లు వేసిన ఇద్దరు అధికారులు పోటీలో ఉన్నట్టు ప్రకటించారు. దీంతో పోలీసు అధికారులు శాంతించారు. ఎట్టకేలకు సాయంత్రం నాలుగు గంటలకు ఓటింగ్ ప్రకారం ఎన్నికలు నిర్వహించగా ఎనిమిది మంది సభ్యుల మద్దతుతో ఎన్‌వీఎస్ దుర్గాదేవి పోలీస్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ సొసైటీ సెక్రటరీగా ఎన్నికయ్యారు. సెక్రటరీగా ఈమె ఐదేళ్ల పాటు పదవిలో ఉంటారు. అనంతరం దుర్గాదేవి అడిషనల్ ఎస్పీ దామోదర్‌ను డైరెక్టర్లతో కలవడంతో ఆయన సొసైటీ పాలక వర్గాన్ని అభినందించారు. పారదర్శకంగా పని చేసి మంచిపేరు తేవాలని పాలకవర్గ సభ్యులకు, సెక్రటరీ మంగాదేవికి సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ యూనియన్ తరఫున పలువురు అధికారులు మంగదేవిని, పాలకవర్గ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో పోలీస్ అసోయేషన్ నాయకులు బలరాం, బ్రహ్మాజీ పాల్గొన్నారు.



నూతన పాలకవర్గాన్ని అభినందిస్తున్న ఏఎస్పీ దామోదర్

కోడి ఈకల నుంచి బయోడీజిల్ తయారీ

● జిల్లా సైన్స్ ఎగ్జిబిషన్‌లో కరప హైస్కూలు ప్రాజెక్టు హైలైట్ ● రాష్ట్ర స్థాయి ఎగ్జిబిషన్‌కు ఎంపిక



ఎగ్జిబిషన్‌లో బయోడీజిల్ ప్రదర్శిస్తున్న దృశ్యం (ఫైల్)

కరప (కాకినాడ రూరల్): జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో కరప హైస్కూలు మాస్టరు కొళింక సుబ్రహ్మణ్యం, విద్యార్థులు సీహెచ్ దొరబాబు, సీహెచ్ ఎస్ఎస్ అభిరామ్‌లతో రూపొందించిన ప్రాజెక్టు కోడి ఈకలనుంచి బయోడీజిల్ ఉత్పత్తి చేయడం అందరి ప్రశంసలు అందుకుని, రాష్ట్ర స్థాయి ఎగ్జిబిషన్‌కు ఎంపికైంది. ఈ ప్రాజెక్టు రూపకల్పనలో గైడ్ టీచర్‌గా ఉన్న సుబ్రహ్మణ్యం సోమవారం బయోడీజిల్ ఉత్పత్తి గురించి వివరించారు. మరో 10–20 ఏళ్లలో అడుగంటిపోయే పెట్రోలియం ఉత్పత్తులకన్నా బయోడీజిల్ తయారీపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కోడి ఈకల నుంచి బయోడీజిల్ ఉత్పత్తి చేయడంలో కొన్ని ప్రయోగాలు విఫలమయ్యాయని, అయినా పట్టుదలతో సాధించామన్నారు. దీని తయారీకి 300 మిల్లీలీటర్ల నీటిలో 100 గ్రాములు కోడి ఈకలను కలిపి అరగంటసేపు బాగా కలుపుతూ మరిగించాలి. తర్వాత ఈ ద్రావణాన్ని 24 గంటలసేపు స్థిరంగా ఉంచాలి. అప్పుడు కిందికి దిగిన ప్రొటీన్ కంటెంట్ ఫ్యాట్‌ను సపరేటింగ్ ఫన్నెల్ ద్వారా వేరుచేయాలి. మిగిలిన ఫ్యాట్‌ను కోనికల్ ఫ్లాస్క్‌లోకి తీసుకుని దానికి తగినంతగా సోడియం మిథాక్సైడ్ కలిపి, అరగంట వేడిచేయాలి. ఇలాచేయడం వల్ల దానిలోని ట్రైగ్లిజరైడ్స్ మీథైల్ ఎస్టర్స్‌గా మారి బయోడీజిల్ తయారవుతుంది. హైడ్రోకార్బన్స్, కర్బన్ మోనాక్సైడ్ సల్ఫర్ ఆక్సైడ్స్‌కానీ ఈబయోడీజిల్ నుంచి విడుదల కావు. ఇది ఎకో ఫ్రెండ్లీ బయోడీజిల్. కోళ్ల నుంచి వచ్చే వ్యర్థాలను ఈ బయోడీజిల్ తయారీకి ఉపయోగించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు. బయోడీజిల్ తయారు చేసేటప్పుడు వచ్చే వ్యర్థాల నుంచి సేంద్రియ ఎరువులు తయారు చేయవచ్చు.



ప్రాజెక్టు గైడ్ సుబ్రహ్మణ్యం



ఎగ్జిబిషన్‌లో బయోడీజిల్ తయారీని వివరిస్తున్న దృశ్యం


వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ రౌతుకు శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు


వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు విజయలక్ష్మికి శుభాకాంక్షలు చెబుతున్న కార్యకర్తలు


వైఎస్సార్‌సీపీ ఫ్లోర్ లీడర్ మేడపాటి షర్మిలారెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న కార్యకర్తలు

ఆశలు, కలలకు ఆలంబనగా..

- అడుగిడిన నూతన సంవత్సరం
- తొలిరోజు ఉల్లాసోత్సాహాల వెల్లువ


నెల్సన్ మెమోరియల్ చర్చిలో కొవ్వొత్తుల ప్రదర్శన

రాజమహేంద్రవరం సిటీ :

కోటి ఆశలకు, కొత్త కలలకు ఆలంబనగా 2018 ఆగమించింది. వివిధ వర్గాల ప్రజలు ఆదివారం అర్ధరాత్రి 12 గంటల వరకూ విందు వినోదాలతో గడిపి, పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి, కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. సోమవారం న్యూ ఇయర్ ఉల్లాసోత్సాహాలు వెల్లువెత్తాయి. పిల్లల నుంచి వృద్ధుల వరకూ పరస్పరం కలుసుకుని, ఫోన్లు, వాట్సాప్‌ల వగైరా మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలుపుకుంటూ తీరిక లేకుండా గడిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారుల నివాసాలు శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చే వారితో సందడిగా మారాయి.

కాగా నగర పాలన అభివృద్ధి దిశ సాగించాలని మేయర్ పంతం రజనీశేషసాయి అధికారులకు సూచించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్‌కు పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితంగా పూర్తి చేయాలన్నారు.

నేతల ఇంటి వద్ద సందడి

దానవాయిపేట: మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిటీ కో ఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు నివాసానికి ఉదయం నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, అభిమానులు చేరుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ డిప్యూటి ఫ్లోర్ లీడర్ గుత్తుల మురళీధరరావు కార్పొరేటర్ మజ్జి నూకరత్నం, మాజీ ఫ్లోర్ లీడర్ పోలు విజయలక్ష్మి, నగర మహిళ అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, మాజీ కార్పొరేటర్లు భీమావరపు వెంకటేశ్వరావు, వాకచర్ల కృష్ణ, తామాడ సుశీల, నీలపాల తమ్మారావు, దంగేటి వీరబాబు, కొల్లేపల్లి శేషయ్య, వివిధ విభాగాల రాష్ట్ర, జిల్లా, నగర కమిటీ కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు , కన్వీనర్లు పోలుకిరణ్ మోహన్ రెడ్డి, మాసా రామ్‌జోగ్, మార్తి నాగేశ్వరావు, పెదిరెడ్ల శ్రీనివాస్, మజ్జి అప్పారావు, కాటం రజనీ కాంత్, ఉప్పాడ కోటా రెడ్డి, సాలా సావిత్రి, నగర అధికార ప్రతినిధి కానుబోయిన సాగర్, ఉదయ్ భాస్కర్, నీలం గణపతి, మైనార్టీ నాయకులు గౌస్ ,మస్తాన్, రబ్బాని శుభాకాంక్షల తెలిపారు. రౌతు సేన ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేసి గజమాలతో రౌతును సత్కరించారు. పార్టీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, యువజన విభాగం రాష్ట అధ్యక్షుడు జక్కంపూడి రాజాలకు పలువురు పార్టీ నాయకులు చేరకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ గ్రేటర్ రాజమహేంద్రవరం కందుల దుర్గేష్‌కు పార్టీ నగర మహిళ అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, ఎస్సీ రాష్ట కార్యదర్శి మార్తి నాగేశ్వరావు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సిటీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణకు పలువురు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకంక్షలు తెలిపారు. వైఎస్సార్ సీపీ ఫ్లోర్ లీడర్ మేడపాటి షర్మిలా రెడ్డి, రూరల్ కో ఆర్డినేటర్ ఆకుల వీర్రాజులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకంక్షాలు తెలిపారు.

చర్చిలలో కొత్త సంవత్సర వేడుకలు

తాడితోట: స్థానిక బైపాస్ రోడ్లోని మల్లిపూడి నెల్సన్ మెమోరియల్ చర్చిలో ఆదివారం రాత్రి, సోమవారం ఉదయం నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రెవరెండ్ రవిరాజ్‌కుమార్ సువార్త సందేశం అందించారు. రెవరెండ్ ఎం.మార్టిన్ యూత్ సంఘం నాయకులు ఏర్పాటు చేసి 30 కేజీల కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తాడితోటలోని ప్రభువైన ఏసు క్రీస్తు సంఘంలో పాస్టర్ రెవరెండ్ పి.ఎం.రాజు సువార్త సందేశం అందించారు. కంబాల పేటలోని బైబిల్ మిషన్ కెతెడ్రల్ చర్చిలో, దేవదాస్ చర్చిలోఆదివారం 12 గంటల వరకూ, సోమవారం ఉదయం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ విజయరాజ్ సువార్త సందేశం అందించారు. చర్చి ఆఫ్ షాలోమ్ ఆఫ్ నెతన్యా చర్చిలో పాస్టర్స్ ఫెలోషిప్ రాష్ట్ర అధ్యక్షుడు కొమనాపల్లి ప్రతాప్ సిన్హా ఆధ్వర్యంలో ప్రతి వారి జీవితాలలో వెలుగులు ప్రసాదించాలని దేవుని ప్రార్థించారు. లూథర్ గిరి చర్చి, నగరంలోని వివిధ చర్చిలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

వినూత్నంగా కూరగాయల బొకే

ఆల్కాట్‌తోట: రాజమహేంద్రవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావుకు సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా వినూత్నంగా కూరగాయల బొకేను రైతుబజార్ల ప్రత్యేకాధికారి బి.రామచంద్రరావు రైతుబజార్ల ఎస్టేట్‌ఆఫీసర్లు, రాజమహేంద్రవరం వ్యవసాయమార్కెట్ కమిటీ కార్యదర్శి ఏజీ చౌదరిలతో కలిసి అందజేశారు. రైతుబజార్లను, రాజమహేంద్రవరం వ్యవసాయమార్కెట్ కమిటీని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న రామచంద్రరావు, చౌదరిలను తనకాల శాలువాలతో సత్కరించారు.


ఏఎంసీ చైర్మన్ తనకాలకు కూరగాయల బొకే అందజేస్తున్న రైతుబజార్ల ప్రత్యేకాధికారి


వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజాను గజమాలతో సత్కరిస్తున్న పార్టీ నాయకులు


సిటీ ఎమ్మెల్యే ఆకులకు శుభాకాంక్షలు చెబుతున్న కార్యకర్తలు


వైఎస్సార్‌సీపీ రూరల్ కో ఆర్డినేటర్ ఆకుల వీర్రాజు కు శుభాకాంక్షలు చెబుతున్న రూరల్ కార్యకర్తలు


వైఎస్సార్ సీపీ గ్రేటర్ రాజమహేంద్రవరం అధ్యక్షుడు కందుల దుర్గేష్‌కు శుభాకాంక్షలు చెబుతున్న పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి

మహిళపై యువకుల దాడి

రాజమహేంద్రవరం క్రైం: ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళను కొందరు యువకులు మాటలతో వేధించడమే కాక దాడి చేసిన సంఘటన త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీతంపేటకు చెందిన సుజాత నూతన సంవత్సరం సందర్భంగా ఇంటి ముందు ముగ్గులు వేస్తుండగా మోటారు సైకిల్‌పై వచ్చిన రాజేష్, కోటి, నాని, ఆనంద్ అనే యువకులు ఆమెను మాటలతో వేధించారు. ప్రతిఘటించిన ఆమెపై దాడికి పాల్పడ్డారు. సుజాత బంధువులు సత్తిబాబు, అనిల్ అడ్డుకోగా వారిపైనా దాడికి పాల్పడ్డారు. గాయాల పాలైన సుజాత ప్రభుత్వ హాస్పటల్ చికిత్స పొందుతోంది. త్రీటౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థిపై దాడి

ఏసీ గార్డెన్స్ శివాజీ వీధికి చెందిన కె.మణికంఠ భాస్కర్ ఆదివారం రాత్రి 12 గంటల ప్రాంతంలో వేమన వీధిలో ఉన్న తన స్నేహితుడి ఇంటికి వెళ్ళి నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్నాడు. 12.30 గంటల ప్రాంతంలో తిరిగి ఇంటికి వస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు రాయితో దాడి చేసి పరారయ్యారు. గాయాల పాలైన అతడిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. భాస్కర్ తండ్రి శివ ప్రసాద్ ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ అదుపు తప్పి ఒకరికి గాయాలు

లింగంపేటకు చెందిన బలభద్రుని సత్యనారాయణ గతనెల 29న కొత్తరోడ్డులో మోటారు సైకిల్‌పై వెళ్తుండగా స్వతంత్ర హాస్పటల్ వద్ద అదుపుతప్పి కిందపడిపోయాడు. ఈ సంఘటనలో గాయాల పాలైన సత్యనారాయణ ప్రభుత్వ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు. త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండో రోజూ భర్త ఇంటి వద్ద నిరసన

రాజమహేంద్రవరం రూరల్: తనకు న్యాయం చేయాలంటూ తన భర్త ఇంటి వద్ద శ్రీలత చేపట్టిన నిరసన సోమవారం రెండో రోజూ కొనసాగించింది. కొంతమూరు గ్రామానికి చెందిన అంబటిపూడి రవీంద్రకు, హైదరాబాద్‌కు చెందిన శ్రీలతకు 2016లో ఆగస్టులో వివాహమైంది. పెళ్ళైన 45 రోజుల తరువాత ఇద్దరి మధ్యా మనస్పర్థలు రావడంతో వేర్వేరుగా ఉంటున్నారు. అనంతరం భర్త రవీంద్ర తనను హైదరాబాద్‌లోని తమ పుట్టింటి దగ్గర వదిలేసినట్టు శ్రీలత పేర్కొంది. వివాదాన్ని పెద్దలు మధ్యపెట్టినా, పోలీసులతో రవీంద్రకు కౌన్సెలింగ్ కూడా ఇప్పించారు. ఇది జరిగి సంవత్సరం గడిచినా తన భర్త నుంచి స్పందన రాకపోవడంతో రెండు రోజుల నుంచి అత్తింటి వద్ద నిరసన తెలియజేస్తున్నానని శ్రీలత వివరించింది.తాను ఆర్థికంగా ఆశపడడం లేదని, భర్తతో కలిసుండాలని కోరుకుంటున్నానని శ్రీలత పేర్కొంది. ఈ ఘటనపై తమకు ఎటువంటి ఫిర్యాదూ అందలేదని రాజానగరం ఇన్‌స్పెక్టర్ ఆర్.సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు.

Why is the right kidney lower than..



P. Neelakantaiah
School Assistant, ZPHS, Kammakandriga, Chittoor.

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.
a) Annelida *b) Echinodermata*
c) Protozoa *d) Arthropoda*

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malpighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex



etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.

A. Excretory organs in human body and excretory materials generated by them are:


Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.

A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.



iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) Which parts of the plants are used as alkaloids?

A. Bark, leaves, flowers, seeds, stem etc.

ii) What are the alkaloids which are used to control the diseases that occur in plants?

A. Nicotine and Pyrethroids.

iii) Name the parts of the plant from which we get alkaloids used as sedative

A. Fruits and flowers

iv) Name the alkaloid which is used to prevent malaria.

A. Quinine

'కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు..'



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

ఏపీ టెట్
తెలుగు
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. 'స్వాతంత్ర్యపు జెండా' గేయ రచయిత ఎవరు?
   1) వేదుల సత్యనారాయణ శాస్త్రి
   2) దేవులపల్లి కృష్ణశాస్త్రి
   3) శంకరంబాడి సుందరాచార్య
   4) గరిమెళ్ల సత్యనారాయణ
2. కింది వాటిలో దేవులపల్లి కృష్ణశాస్త్రి రచన కానిది ఏది?
   1) కృష్ణపక్షం 2) ఊర్వశి
   3) ప్రవాసం 4) రుద్రవీణ
3. 'జారిన గుండె' పాఠ్యభాగ రచయిత?
   1) మధురాంతకం నరేంద్ర
   2) మధురాంతకం రాజారాం
   3) శాంతి నారాయణ
   4) మధురాంతకం మహేంద్ర
4. 'జారిన గుండె' పాఠ్యభాగం ఏ జిల్లా మాండలికంలో ఉంది?
   1) నెల్లూరు 2) కడప
   3) చిత్తూరు 4) గుంటూరు
5. సుమతి శతకకర్త ఎవరు?
   1) సోమన 2) బద్దెన
   3) మారన 4) మంచెన
6. సుమతి శతక పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
   1) తేటగీతి 2) ఆటవెలది
   3) చంపకమాల 4) కందం
7. 'ఒరులేయవి యొనరించిన నరవర! యప్రియము తనమనంబునకగు తా నొరులకు నవిసేయకునికి పరాయణము పరమధర్మ పథంబులకెల్లన్' ఈ నీతిపద్యం రచయిత ఎవరు?
   1) బద్దెన 2) తిక్కన
   3) వేమన 4) ఎర్రన
8. 'మ్రోగిన గంటలు' పాఠ్యభాగ రచయిత?
   1) గురజాడ 2) కృష్ణశాస్త్రి
   3) కరుణశ్రీ 4) స్ఫూర్తిశ్రీ
9. కరుణశ్రీ అసలు పేరు?
   1) జంధ్యాల శంకరశాస్త్రి
   2) జంధ్యాల జయకృష్ణశాస్త్రి
   3) జంధ్యాల రామశాస్త్రి
   4) జంధ్యాల పాపయ్యశాస్త్రి
10. ఆరుద్ర అసలు పేరు?
    1) భాగవతుల శంకరశాస్త్రి
    2) భాగవతుల సదానంద శాస్త్రి
    3) భాగవతుల సదాశివశంకర శాస్త్రి
    4) భాగవతుల పూర్ణానంద శాస్త్రి
11. ఆరుద్ర రచించిన త్వమేవాహం, కూనలమ్మ పదాలు వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, గేయకావ్యం
    2) గేయకావ్యం, పద కవిత్వం
    3) గేయకావ్యం, వచన కవిత
    4) వచన కావ్యం, పద్య కవిత
12. ఆరుద్రకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రదానం చేసిన బిరుదు?
    1) డాక్టరేట్ 2) డి. లిట్.
    3) కళాప్రపూర్ణ 4) సర్వ కళావిశారద
13. 'కుసుమోపదేశం' పాఠ్యభాగ రచయిత?
    1) దాశరథి కృష్ణమాచార్యులు
    2) వానమామలై వరదాచార్యులు
    3) కాళోజీ నారాయణ రావు
    4) కరుణశ్రీ
14. కింది వాటిలో వానమామలై వరదాచార్యుల బిరుదు ఏది?
    1) అభినవ పోతన 2) అభినవ కాళిదాసు
    3) మధురకవి 4) పైవన్నీ
15. వానమామలై వరదాచార్యుల రచనలు 'పోతన చరిత్రం' 'రైతుబిడ్డ' వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, బుర్రకథ
    2) గేయకావ్యం, పద్యకావ్యం
    3) వచన కావ్యం, బుర్రకథ
    4) పద్యకావ్యం, హరికథ
16. 'గువ్వల చెన్న శతకం' పద్యాలు ఏ ఛందస్సుల్లో ఉన్నాయి?
    1) తేటగీతి 2) ఆటవెలది
    3) ఉత్పలమాల 4) కందం
17. 'సుభాషిత రత్నావళి' శతక రచయిత?
    1) ఎలకూచి బాలసరస్వతి
    2) ఏనుగు లక్ష్మణకవి 3) చిన్నయసూరి
    4) వీరేశలింగం పంతులు
18. 'కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు వితరణి యైనన్..' అనే పద్యపాదాలు ఏ శతకం లోనివి?
    1) వేమన 2) సుమతి
    3) గువ్వల చెన్న శతకం
    4) కుమారి శతకం
19. జాషువా రచించిన 'శిల్పి' పాఠ్యభాగం ఖండకావ్యంలోని ఏ భాగం నుంచి గ్రహించారు?
    1) రెండో భాగం 2) మూడో భాగం
    3) ఐదో భాగం 4) మొదటి భాగం
20. 'అతిథి మర్యాద' పాఠ్యభాగ రచయిత?
    1) కరుణశ్రీ 2) ఉష శ్రీ
    3) స్మితశ్రీ 4) హితశ్రీ
21. ఉషశ్రీ పూర్తిపేరు?
    1) చామర్తి కనకయ్య
    2) పురాణపండ మల్లయ్యశాస్త్రి
    3) పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు
    4) పురాణం సుబ్రహ్మణ్య శర్మ
22. నరసింహ శతకకర్త ఎవరు?
    1) మారద వెంకయ్య
    2) శేషప్ప కవి
    3) గోగులపాటి కూర్మనాథ కవి
    4) ఉత్పల సత్యనారాయణాచార్యులు
23. నరసింహ శతకంలో పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
    1) ఉత్పలమాల 2) చంపకమాల
    3) సీసం 4) కందం
24. 'పత్రికొకటియున్న పదివేల సైన్యమూ పత్రికొక్కటున్న మిత్రకోటి..' అని చెప్పిన శతకకర్త?
    1) వేమన 2) బద్దెన
    3) నార్ల వెంకటేశ్వరరావు
    4) గువ్వల చెన్నడు
25. సభారంజన శతకకర్త ఎవరు?
    1) నార్ల వెంకటేశ్వరరావు
    2) ఏలూరుపాటి అనంతరామయ్య
    3) పక్కి వెంకట నరసయ్య
    4) గుండవరపు లక్ష్మీనారాయణ
26. 'సభారంజక శతకం' ఏ ఛందస్సులో ఉంది?
    1) తేటగీతి 2) కందం
    3) ఆటవెలది 4) చంపకమాల
27. 'మిత్ర సాహస్రి' శతక కర్త?
    1) మారద వెంకయ్య
    2) కంచర్ల గోపన్న
    3) నార్ల వెంకటేశ్వరరావు
    4) కొండూరి వీర రాఘవాచార్యులు
28. 'మిత్ర సాహస్రి' శతకం ఏ ఛందస్సులో ఉంది?
    1) కందం 2) ఉత్పలమాల
    3) ఆటవెలది 4) సీసం
29. 'వదువు జీర్ణమైన స్వాంతంబు పండును తిండి జీర్ణమైన నిండు బలము..' ఈ పాదాలు ఏ శతకం లోనివి?
    1) భాస్కర శతకం 2) వెంకటేశ శతకం
    3) సభారంజన శతకం
    4) మిత్ర సాహస్రి శతకం
30. నండూరి సుబ్బారావు రచించిన 'హద్దులు–హద్దులు' పాఠ్యభాగం ఏ ప్రక్రియకు చెందింది?
    1) కథానిక 2) నాటిక
    3) నాటకం 4) గల్పిక
31. శ్రీశ్రీ 'ప్రతిజ్ఞ' ఖండికను ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
    1) ఖడ్గసృష్టి 2) మరో ప్రస్థానం
    3) మహా ప్రస్థానం 4) సిప్రాలి
32. మార్క్సిస్టు ప్రణాళిక ఆధారంగా శ్రీశ్రీ రచించిన గేయం ఏది?
    1) జయభేరి 2) ప్రతిజ్ఞ
    3) నవ కవిత 4) దేశ చరిత్రలు
33. 'మానవుడే నా సంగీతం– మనుష్యుడే నా సంగీతం' అని పలికిన ఆధునిక కవి?
    1) దాశరథి 2) సినారె
    3) శ్రీశ్రీ 4) ఆరుద్ర
34. శ్రీశ్రీ 'చైతన్య స్రవంతి పద్ధతి'ని ఏ రచనలో ప్రవేశపెట్టాడు?
    1) రేడియో నాటికలు
    2) కార్టూన్ కవితలు 3) సిప్రాలి
    4) చరమరాత్రి కథలు
35. 'గులాబీ అత్తరు' కథానిక రచయిత ఎవరు?
    1) శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి
    2) వేలూరి శివరామశాస్త్రి
    3) మాడపాటి హనుమంతరావు
    4) మునిమాణిక్యం నరసింహారావు
36. 'ప్రకృతి ఒడిలో' పాఠ్యభాగ రచయిత?
    1) ఎ.బి.కె. ప్రసాద్
    2) నార్ల వెంకటేశ్వరరావు
    3) కొడవటిగంటి కుటుంబరావు
    4) నండూరి రామ్మోహనరావు
37. 'సందేశం' పాఠ్యభాగ రచయిత ఎవరు?
    1) దాశరథి 2) బోయి భీమన్న
    3) జాషువా 4) ఎస్.టి. జ్ఞానానంద కవి
38. 'కూలీ నుంచి కళాప్రపూర్ణ వరకు' అనే స్వీయ చరిత్ర ఎవరిది?
    1) బోయి భీమన్న
    2) తుమ్మల సీతారామమూర్తి
    3) ఎస్.టి. జ్ఞానానంద కవి
    4) జాషువా
39. కింది వాటిలో జ్ఞానానంద కవి రచన కానిది?
    1) దీనబంధు శతకం 2) ఆమ్రపాలి
    3) పాంచజన్యం 4) క్రీస్తు చరిత్ర
40. 'ఎందుకు పారేస్తా నాన్నా!' పాఠ్యభాగ రచయిత ఎవరు?
    1) కాళీపట్నం రామారావు
    2) చాగంటి సోమయాజులు
    3) అట్టాడ అప్పలనాయుడు
    4) మునిమాణిక్యం నరసింహారావు
41. చాగంటి సోమయాజులు కథల్లో సామాజిక చిత్రీకరణ ఉన్న కథ ఏది?
    1) కుంకుడాకు 2) ఎంపు
    3) భల్లూక స్వప్నం 4) పైవన్నీ
42. 'కళింగ కథానికలు' సంపాదకులు ఎవరు?
    1) కాళీపట్నం రామారావు
    2) చాగంటి సోమయాజులు
    3) అట్టాడ అప్పలనాయుడు
    4) గెంటాడ గౌరినాయుడు
43. 'ప్రకటన' పాఠ్యభాగాన్ని తిలక్ రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
    1) గోరువంకలు 2) తిలక్ కథలు
    3) అమృతం కురిసిన రాత్రి
    4) తిలక్ నాటికలు
44. తిలక్ రచనలు 'అమృతం కురిసిన రాత్రి' 'సుశీల పెళ్లి' వరుసగా ఏ ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, కథానిక
    2) వచన కవిత్వం, నాటిక
    3) గేయకావ్యం, కథానిక
    4) ఖండకావ్యం, నాటకం
45. తిలక్ 'అమృతం కురిసిన రాత్రి' కవితా సంపుటికి లభించిన సాహితీ పురస్కారం?
    1) మూర్తిదేవీ పురస్కారం
    2) కబీర్ సమ్మాన్ పురస్కారం
    3) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం
    4) జ్ఞానపీఠ్ పురస్కారం
46. 'ఆలోచనం' పాఠ్యభాగం దాశరథి రచించిన ఏ గ్రంథం లోనిది?
    1) ఆలోచనాలోచనం 2) అగ్నిధార
    3) మహాంధ్రోదయం 4) రుద్రవీణ
47. దాశరథి రచించిన ఏ గ్రంథానికి 'కేంద్ర సాహిత్య అకాడమీ' పురస్కారం లభించింది?
    1) కవితా పుష్పకం 2) రుద్రవీణ
    3) తిమిరంతో సమరం 4) పునర్నవం
48. ఆంధ్రప్రదేశ్ చివరి ఆస్థాన కవి ఎవరు?
    1) విశ్వనాథ సత్యనారాయణ
    2) చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి
    3) శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
    4) దాశరథి
49. 'కరపత్రం' పాఠ్యభాగ మూల రచయిత?
    1) ఆచార్య జి. నాగయ్య
    2) ఆచార్య గల్లా చలపతి
    3) ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి
    4) ఆచార్య రాచపాలెం చంద్రశేఖర రెడ్డి
50. తిక్కన 'నిర్వచనోత్తర రామాయణం' ఏ కోవకు చెందిన కావ్యం?
    1) చంపూ కావ్యం 2) గద్య కావ్యం
    3) ద్విపద కావ్యం 4) పద్య కావ్యం
51. సర్వేశ్వర శతకకర్త ఎవరు?
    1) పాల్కురికి సోమనాథుడు
    2) యథావాక్కుల అన్నమయ్య
    3) కరుణశ్రీ 4) మారద వెంకయ్య
52. 'రంగదరాతిభంగ, ఖగరాజతురంగ విపత్పరంపరోత్తుంగ' అనే పద్య పాదం ఏ శతకం లోనిది?
    1) భాస్కర శతకం 2) శ్రీభర్గ శతకం
    3) దాశరథి శతకం 4) రాజశేఖర శతకం
53. 'రామదాసు'గా పేరొందిన శతకకర్త?
    1) మారద వెంకయ్య
    2) యథావాక్కుల అన్నమయ్య
    3) తాళ్లపాక పెద తిరుమలాచార్యులు
    4) కంచర్ల గోపన్న
54. రాజశేఖర శతకకర్త ఎవరు?
    1) బమ్మెర పోతన 2) ధూర్జటి
    3) సత్యవోలు సుందర కవి
    4) అయ్యలరాజు రామభద్రుడు
55. శ్రీభర్గ శతకకర్త ఎవరు?
    1) కూచిమంచి తిమ్మకవి
    2) పోతన 3) పాల్కురికి సోమన
    4) ధూర్జటి
56. 'గాజుం బూస యనర్ఘ రత్నముగునా? కాకంబు రాయంచ యౌనా?' అనే పద్యపాదం ఏ శతకం లోనిది?
    1) సుమతి శతకం 2) రాజశేఖర శతకం
    3) శ్రీభర్గ శతకం 4) సర్వేశ్వర శతకం
57. 'ఆడిన మాట' పాఠ్యభాగం ఏ గ్రంథం లోనిది?
    1) హరిశ్చంద్రోపాఖ్యానం
    2) భోజరాజీయం 3) శివతాండవం
    4) ఆంధ్రావళి
58. అనంతామాత్యుడు రచించిన 'భోజరాజీయం' 'రసార్ణవం' వరుసగా ఏయే ప్రక్రియలకు చెందిన గ్రంథాలు?
    1) కథాకావ్యం, ఛందోగ్రంథం
    2) నీతిశాస్త్ర గ్రంథం, అలంకార శాస్త్ర గ్రంథం
    3) కథాకావ్యం, అలంకార శాస్త్ర గ్రంథం
    4) గేయకావ్యం, ఛందోగ్రంథం
59. 'స్వభాష' పాఠ్యభాగాన్ని పానుగంటి రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
    1) సాక్షి వ్యాసాలు – రెండో సంపుటి
    2) సాక్షి వ్యాసాలు – మూడో సంపుటి
    3) సాక్షి వ్యాసాలు – మొదటి సంపుటి
    4) సాక్షి వ్యాసాలు – నాలుగో సంపుటి
60. పానుగంటి రచించిన 'సారంగ ధర', 'సాక్షి' వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, వ్యాస సంపుటి
    2) చారిత్రక నాటకం, అధిక్షేప వ్యాస సంపుటి
    3) పౌరాణిక నాటకం, గేయ కావ్యం
    4) సాంఘిక నాటకం, విమర్శ వ్యాస సంపుటి

సమాధానాలు

1) 2	2) 4	3) 2	4) 3	5) 2
6) 4	7) 2	8) 3	9) 4	10) 3
11) 2	12) 3	13) 2	14) 4	15) 1
16) 4	17) 2	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 3	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 4	30) 2
31) 3	32) 2	33) 3	34) 4	35) 1
36) 3	37) 4	38) 3	39) 4	40) 2
41) 4	42) 2	43) 3	44) 2	45) 3
46) 2	47) 3	48) 4	49) 2	50) 4
51) 2	52) 3	53) 4	54) 3	55) 1
56) 3	57) 2	58) 3	59) 2	60) 2

ప్రవేశాలు

కామన్ లా అడ్మిషన్ టెస్ట్ - 2018

దేశంలోని ప్రముఖ న్యాయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు నిర్వహించే 'క్లాట్ – 2018' (కామన్ లా అడ్మిషన్ టెస్ట్)కు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.


వివరాలు..

- అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు
  అర్హత: ఇంటర్ లేదా తత్సమానం ఉత్తీర్ణత.
  కోర్సు వ్యవధి: ఐదేళ్లు.
- పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సు
  అర్హత: ఎల్.ఎల్.బి. లేదా తత్సమానం ఉత్తీర్ణత.
  కోర్సు వ్యవధి: ఏడాది
- **ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది:** మార్చి 31.
- **పరీక్ష తేది:** మే 13.

పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.
వెబ్‌సైట్: www.clat.ac.in

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.


తేనెటీగల శరీరంలో 'హనీస్టుమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.

పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.

కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరందాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.

ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!


అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించ గలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.







ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.



W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!





● చామంతీ.. ఏమిటీ ఈ వింత!



పూలగుత్తిలా ఉన్న చామంతి మొక్క

రాయివరం (మండపేట): చామంతి..ఏమిటే ఈ వింత అని ఓ సినీ కవి పరవశించిపోతే... బంతీ...చామంతి అంటూ హుషారెక్కించే పాట రాసి చిరుతో స్టెప్పులేయించారు మరో సినీ కవి. వారంతా ఇటువంటి మొక్కలను చూసే తన సినీ గీతాలను మైమరచి రాసేసినట్టున్నారు. రాయవరంలో పెంకే రాజు ఇంటి వద్ద ఉన్న చామంతి పూల మొక్కకు ఒళ్లంతా కళ్లు అన్నట్లుగా పూలు పూసింది. సాధారణంగా చామంతి మొక్కకు గట్టిగా పూస్తే 50 వరకు పూలు పూస్తాయి. అయితే ఈ మొక్క వందలాది పూలను పూసింది. మొక్క నాటిన నాలుగేళ్ల నుంచి ఇలాగే పూస్తున్నట్లు రాజు భార్య మంగ 'సాక్షి'కి తెలిపారు. పూల బొకేలా విచ్చుకున్న ఈ చామంతి మొక్కను చూసిన వారంతా వావ్..అనుకోక తప్పడం లేదు.

● డబుల్ ధమాకా...



వై.రామవరం మండలం, యార్లగడ్డ పంచాయతీ, శేషరాయి గ్రామంలో రెండు గెలలు వేసిన అరటిచెట్టు

వై.రామవరం: వై.రామవరం మండలం యార్లగడ్డ పంచాయతీ శేషరాయి గ్రామంలో ఒక అరటి చెట్టు, ఒకే కాండానికి రెండు గెలలు వేసి, అందరినీ అబ్బుర పరుస్తోంది. ఆ పంచాయతీ మాజీ సర్పంచి పల్లాల కాశీ విశ్వనాథరెడ్డి పొలంలో ఉన్న ఆ అరటి చెట్టు రెండు గెలలు వేసింది. సాధారణంగా అరటి చెట్టు ఒకే గెల వేస్తుంది. ఇక గెలలు వేయదు. ఆ చెట్టును నరికివేస్తారు. అటువంటి అరటిచెట్టు రెండు గెలలు వేసి డబుల్ ధమాకాను ఆ రైతుకు అందించింది.

రత్నగిరిపై కానరాని న్యూఇయర్ సందడి

- ప్రభుత్వ ఆదేశాల అమలు
- అమ్మకాలు లేక పూల వ్యాపారుల గగ్గోలు



స్వామి సన్నిధిలో చాగంటి కోటేశ్వరరావు దంపతులు

అన్నవరం (ప్రత్తిపాడు): ప్రభుత్వ ఆదేశాల మేరకు రత్నగిరిపై సోమవారం న్యూఇయర్ వేడుకలు రద్దు చేశారు. ఏటా జనవరి ఒకటో తేదీన రత్నగిరి పై శ్రీసత్యదేవుని ఆలయాన్ని రంగురంగుల పుష్పాలతో అలంకరించేవారు. ఈసారి ఈ అలంకరణ చేయలేదు. దేవస్థానం చైర్మన్, ఈఓలు వేడుకలకు దూరంగా ఉండడంతో అధికారులు, గ్రామస్తులు కూడా ఎవరూ రాలేదు. దీంతో కొండపై సందడే లేకుండా పోయింది. ఈ ప్రభావం పూల వ్యాపారంపై పడింది.

సత్యదేవునికి చాగంటి పూజలు

ప్రముఖ ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు దంపతులు శ్రీసత్యదేవుని దర్శించి పూజలు చేశారు. వారికి పండితులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేదపండితులు వారికి వేదాశీస్సులు అందజేశారు. అనంతరం స్వామివారి ప్రసాదాలను ఆలయ ఇన్‌స్పెక్టర్ పోల్నాటి లక్ష్మీనారాయణ అందజేశారు.

ఇదిగో పాము... వచ్చారో జాగ్రత్త

▸ ఉడతలకు, ఎలుకలకు చెక్ ▸ సరికొత్త చిట్కాలతో కొబ్బరి రైతుల పాట్లు

అమలాపురం: కొబ్బరిచెట్టుపై పాము బొమ్మలు చూశారా? తోటలకు దిష్టి తగలకుండా వేసిన బొమ్మకాదు ఇది. కొబ్బరి రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేసే ఉడతలు. ఎలుకలు దాడి నుంచి కొబ్బరి చెట్టును..దిగుబడిని రక్షించుకునేందుకు రైతులు ఇలా పాము బొమ్మలను గీస్తున్నారు. సాధారణంగా ఎలుకలు, ఉడతలు కొట్టడంతో చెట్టు పలురకాలుగా ధ్వంసమవుతోంది. కొబ్బరి పిందెలను, చిన్నపాటి కాయలను సైతం ఇవి కొట్టేస్తుంటాయి. అలాగే డొలకలు, కొబ్బరి ఆకులు మొత్తాల్లో చేరి మొవ్వును తినేస్తాయి. ఇలా చేయడం వల్ల కొబ్బరి చెట్టు కూడా దెబ్బతిన చనిపోయే ప్రమాదముంది. రైతులు వీటిని సకాలంలో గుర్తించకుంటే కొబ్బరితోట నాశనమవుతోంది. కొబ్బరితోట ఒక్కటే కాదు.. దాని అంతర పంటగా సాగు చేసే కోకో ఎలుక, ఉడతల దాడివల్ల ఎక్కువగా నష్టపోతోంది. దీంతో పాటు ఇతర అంతర పంటలకు కూడా నష్టం వాటిల్లితోంది. వీటిని నిర్మూలించాలంటే మట్టుబెట్టడం మినహా మరో మార్గం లేదు. కానీ కొంతమందికి ఉడతను చంపడానికి సెంటిమెంట్ అడ్డువస్తోంది. ఇటువంటి రైతులు వాటిని భయపెట్టేందుకు, చెట్టు ఎక్కకుండా చేసేందుకు ఇలా పాము బొమ్మలను వేస్తున్నారు.

ఎలుక నివారణకు ఆల్యూమినియం రేకు మంచిది...

ఎలుకలు, ఉడతల నివారణకు పాము బొమ్మలు వేయడం మంచిదే. కానీ ఇది అన్నిసార్లు మంచి ఫలితాన్నివ్వదని అమలాపురానికి చెందిన ఆదర్శ రైతు అబ్బిరెడ్డి రంగబాబు తెలిపారు. కొబ్బరి, కోకో, ఇతర అంతర పంటపై సుదీర్ఘ అనుభవం ఉన్న ఆయన ఎలుకల నివారణ 'సాక్షి'కి ఆయన తెలిపిన వివరాలు ఆయన మాటల్లోనే...

ఎలుకలు చాలా తెలివైనవి. ముఖ్యంగా చెట్లు ఎక్కే ఎలుకల జాతి రకాన్ని రేటస్..రేటస్ అంటారు. కొబ్బరి చెట్లపై పాము బొమ్మలున్నా ఎలుకలు చెట్టు ఎక్కడం మానవు. పాము బొమ్మలను ఒకటి, రెండుసార్లు చూపి భయపడి చెట్టు ఎక్కకున్నా, తరువాత అవి బొమ్మలని ఎలుకలు పసిగట్టగలవు. చెట్టు ఎక్కి యథావిధిగా ధ్వంసం చేస్తాయి. వీటి నిర్మూలనకు పలు పద్ధతులున్నాయి.



కొబ్బరిచెట్టుపై పాము బొమ్మ



ఈ తోటలోని ప్రతిచెట్టుపైనా పాము బొమ్మలుజు



ఎలుకలు, ఉడతల వల్ల రాలిపోయిన కొబ్బరి పిందెలు

- పుస్తకాలకు వేసే అట్టలు (ట్రాన్స్‌ప్లంట్ పేపర్)ని చెట్టుకు చుట్టాలి. కొబ్బరి చెట్టు కాండం గరుకుగా ఉండడం వల్ల ఎలుక ఎక్కేందుకు సలువుగా ఉంటుంది. కాబట్టి అట్ట పుస్తకాలకు వేసే అట్టలాంటి ట్రాన్స్‌పెంట్ పేపరును చుట్టడం మంచి ఫలితానిస్తోంది. దీనివల్ల ఎలుక, ఉడతలు కాళ్లు జారి కింద పడిపోతాయి.
- ఆట్టలకు వేసే పేపరుకన్నా ఉత్తమమైన పద్ధతి అల్యూమినియం రేకులను తొడగడం. ఇలా చేయడం వల్ల కూడా ఎలుకలు జారిపడతాయి.
- అల్యూమినయం రేకు, ప్లాస్టిక్ రేకుతో గరాటా ఆకారంలో చెట్టు మధ్యలో ఏర్పాటు చేయాలి. ఇలా చేయడం వల్ల అక్కడకు వెళ్లే ఎలుకలు, ఉడతలుపైకి వెళ్లేందుకు అవకాశముండదు.
- గ్రీజులో మోనోక్రోటోఫాస్ మందును రాస్తే ఎలుక కాళ్లకు గ్రీజు అంటుకుంటుంది. దీన్ని నోటితో శుభ్ర పరుచుకుంటాయి. అప్పుడు విషం నోటిలోకి వెళ్లి ఎలుక చనిపోతోంది.
- చెట్టు దిగువ భాగంలో కొబ్బరి డొక్కల మధ్యలో ఎలుకల నివారణ ముందు ఉంచాలి. (ఫెర్మనెంట్ బైట్ స్టేషన్) ఎలుకలు చెట్టుమీదకు దిగినప్పుడు ఈ మందు తిని చనిపోతాయి.)

జాతీయ స్థాయి స్కేటింగ్‌లో గైట్ విద్యార్థి ప్రతిభ

రాజానగరం:

రోలర్ రిలే స్కేటింగ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహారాష్ట్రలో జరిగిన జాతీయ స్థాయి స్కేటింగ్‌లో గైట్ స్కూల్ ఆఫ్ పార్మసీకి చెందిన ఎం.కేశవకృష్ణ అనే విద్యార్థి నాలుగు విభాగాల్లో మూడు స్వర్ణ, ఒకటి రజత పతకాలను అందుకున్నాడు. దీంతో కళాశాల యాజమాన్యం సహకారంతో జనవరి 21న మలేషియాలో జరిగే ప్రపంచ స్థాయి పోటీలకు వెళ్తున్నాడని ప్రిన్సిపల్ డాక్టర్ ఎండీ ధనరాజ్ సోమవారం ఇక్కడ విలేకరులకు తెలిపారు. ఇంతవరకు కేశవకృష్ణ గెలుచుకున్న పతకాల వివరాలను తెలియజేశారు.



స్కేటింగ్‌లో వివిధ పతకాలు పొందిన విద్యార్థి కేశవకృష్ణను అభినందిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ ధనరాజ్

సంవత్సరం	స్కేటింగ్ పోటీ జరిగిన ప్రదేశం	పొందిన పతకాలు
2008	హైదరాబాద్	రజత పతకం.
2009	విశాఖపట్నం హైదరాబాద్, ఢిల్లీ కాకినాడ (ఓపెన్)	బంగారు, రజతం, కాంస్యం
2010	హైదరాబాద్, చండీఘర్, కాకినాడ (కాకినాడ)	2 రజతం, 2 బంగారు పతకాలు, ఒక సిల్వర్
2011	హైదరాబాద్, కాకినాడ, (ఓపెన్), విశాఖపట్నం (ఓపెన్) 2 ,	రజతం 2 బంగారం, 1 రజతం
2012	హైదరాబాద్, ఢిల్లీ, ఢిల్లీ	2 బంగారం, రజతం 2 రజతంతో 7వ స్థానం
2013	కాకినాడ, (ఓపెన్) హైదరాబాద్, ముంబాయ్	(ఓపెన్ 3 బంగారు పతకాలు, 1 బంగారం, 2 రజతంతోపాటు 6వ స్థానం
2017	గోవా ఔరంగాబాద్	4 బంగారు పతకాలు, 3 బంగారం,, ఒకటి కాంస్యం



కడదాకా నీవెంటే..



ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డె ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు




'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు

ప్రజా సంకల్ప యాత్ర



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం





జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

నాలుగేళ్ల టీడీపీ పాలన అంతా అస్తవ్యస్తం
రోజులు గడుస్తున్నా దరి చేరని సంక్షేమం
దోపిడీ రాజ్యంలో నలిగిపోతున్న జనం
అరాచక ప్రభుత్వం ఇంకెన్నాళ్లంటున్న ప్రజానీకం

నేనున్నానంటూ జననేత అడుగేసిన తరుణం
బడుగు బలహీన వర్గాల్లో గుండె నిండా ధైర్యం
నవరత్నాలతో వెల్లివిరిసిన ఆనందం
రాజన్న రాజ్యం మళ్లీ తెస్తారనే నమ్మకం

పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆశయం
రైతు కష్టానికి ప్రతిఫలం దక్కాలనే ధ్యేయం
ప్రతి ఇంటా ఆనంద కాంతులు నింపాలనే లక్ష్యం
ఇదే జనహితుడి సంకల్పం.



• మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

• సంకల్ప సారథులు



ముదివేడు వద్ద పాదయాత్రలో ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేలు నారాయణస్వామి, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..



అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి